# కర్నూలు । నంద్యాల
# వార్త

30 ఆగస్టు , 2022 మంగళవారం పేజీలు 4


## 55అడుగుల మట్టి వినాయక విగ్రహం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది



కర్నూలుక్రైం, ఆగస్టు29, ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి కర్నూలు నతగరంలోని 1వ వార్డులోని రాఘవేంద్ర మఠం వద్ద ప్రతిష్ట చేస్తున్న 55 అడుగుల మట్టి గణనాథుడి వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్నూలు నగరంలో ఆంధ్రప్రదేశ్‌లో వినాయక చవితి పండుగ భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని సోమవారం తెలిపారు. గతంలో తాను కర్నూలు శాసన సభ్యునిగా ఉన్నప్పుడు 2016 నుండి 2018 వరకు బక్రీద్ మరియు వినాయక నిమజ్జనం ఒకేసారి వచ్చాయన్నారు. అయినా ఏ సమస్య లేకుండా ఇరు మతాల వారి పండుగలు ఒకరినొకరు గౌరవంతో విజయవంతం చేసుకున్న చరిత్ర నగర ప్రజలదని కొనియాడారు. ముస్లిం సోదరులు అనేక మంది మసీదుల వద్ద అల్పాహారం మరియు వాటర్ ప్యాకెట్లు ఇచ్చి వినాయక విగ్రహాల నిర్వాహకులకు అందజేసేవారన్నారు. హిందూ సోదరులు కూడా అక్కడ ఎటువంటి డ్రమ్స్ ఉపయోగించకుండా చూసేవారన్నారు. ఇంతటి మంచి చరిత్ర కర్నూలుకు ఉందని దీనిని ఎవరు చెడ్డగొట్టలేరన్నారు. 55అడుగుల మట్టి వినాయకుడు ఎటువంటి విఘ్నలు లేకుండా పూజలు అందుకుంటారని తెలిపారు. ఈ విగ్రహాన్ని 11 రోజులకు నిమజ్జనం చేస్తామని అలాగే దీనిని నదిలో కాకుండా ఫైరింజన్ సహాయంతో ఇక్కడే నిమజ్జనం చేస్తామని తెలిపారు. ఇందులో కమిటీ సభ్యులు కళ్యాణ్, అశోక్, నిఖిల్, ఉమాన్న, సతీష్, శ్రీనివాసరెడ్డి, భరత్, మహేష్, నాగరాజు, కిట్టు, మహేష్, ధీరజ్, రవిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.





## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ..

### : ముఖ్య అతిథిగా టిజి భరత్

కల్లూరు, ఆగష్టు, 29, ప్రభాతవార్త : కర్నూలు నగర స్థానిక పాత బస్ స్టాండ్ నందు శ్రీ వాసవి ఏజన్సీస్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ పారిశ్రామిక వేత్త టిజి భరత్ వారి చేతుల మీదుగా 800 మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. వాసవి ఏజన్సీస్ అధినేత శేషఫణి మాట్లాడుతూ గత 6 సంవత్సరంల నుండి పర్యావరణ పరిరక్షణ కోసం తమ వంతు కృషిగా మట్టి గణపతి విగ్రహాలను పంచుతున్నాం అని తెలిపారు. అలాగే టిజి మాట్లాడుతూ ఎకో ఫ్రెండ్లి విగ్రహాలను పెట్టే వారిని తాను కూడా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ రత్న ప్రసాద్ ధీరేంద్ర నాథ్ పాల్గోన్నారు.



## భయం గుపెట్లో.. ఒకటో తారీకు..!

- సీపీయస్ ఉద్యోగుల మిలీనియం మార్చ్‌కు ప్రభుత్వం విభూదీ..
- ఓ పక్క జీతాల భయం..మరోపక్క సీపీయస్ ఉద్యోగుల ఆందోళన..
- ఉద్యోగుల కదిలికల పట్ల పోలీసుల చేతులకు, బుర్రలకు పదును..
- సీపీయస్ ఉద్యోగులపై నిఘా..నిఘా..

"రాష్ట్ర ప్రభుత్వానికి ఒకటో తేదీ అంటేనే భయం పట్టుకుంది.. జీతాలు ప్రభుత్వ పదవీ విరమణ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వాలి..ప్రతి నెల కూడా 20వ తేదీ వరకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి.. ఇలాంటి నేపథ్యంలో సెప్టెంబరు ఒకటో తేదీ అంటే ప్రభుత్వం వణికి పోతోంది.. దానికి కారణం జీతాలు ఒక్కటే కాదు.. ఉద్యోగుల డిమాండ్.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ ఓపిఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీమ్) కావాలని డిమాండ్ చేస్తున్నారు.. కానీ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జీపిఎస్ (గవర్నమెంట్ పెన్షన్ స్కీం) సూచించింది.. ప్రస్తుతం సీపీయస్ (కాంప్రమెన్సివ్ పెన్షన్ స్కీం) అమలవుతోంది.. అటు జీపిఎస్ లేదా ఇటు సీపీయస్ రెండు కూడా ఉద్యోగ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి.. ఎందుకంటే ఉద్యోగులకు భద్రత ఉండదు. పదవి విరమణ చేస్తే పెన్షన్ రాదు.. వైద్య సౌకర్యాలు ఉండవు"..

కోసిగి, ఆగస్టు 29, ప్రభాతవార్త : గత ఎన్నికలకు ముందు పాదయాత్ర చేస్తున్న సమయంలో జగన్ తాను అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సీపిఎస్ తొలగిస్తాను.. అందరికి ఓపిఎస్ ఇస్తాను. నన్ను నమ్మండి..అంటూ గ్రామ గ్రామాన ప్రచారం చేసారు.. దీంతో ఉద్యోగులందరూ ఏకపక్షంగా జగన్‌కు ఓటేశారు..దీంతో ఆయన అఖండ మెజార్టీతో గెలిచారు.. అనంతరం దానిని విస్మరించారు.. పైగా రెండు నెలల క్రితం జరిగిన ఉద్యోగుల సమావేశంలో తమకు సీపీఎస్ అంటే సాంకేతిక అవగాహన తెలియక హామీ ఇచ్చాము.. అది అమలు సాధ్యం కాదంటూ చేతులెత్తేశారు.. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కేవలం ప్రభుత్వ ఉద్యోగులు 50వేల నుంచి 60వేల వరకు ఉన్నారు.. వారు గాక కాంట్రాక్టు ఉద్యోగులు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు అదనం,, ఇందులో పాత పెన్షన్ పొందే ఉద్యోగులు 30వేల మంది మిగిలిన వారంతా సీపీఎస్‌లో ఉన్నారు..

• వివరాలు 2లో



## అరాచకపాలన రాజ్యమేలుతుంది : కోట్ల

నందవరం, ఆగష్టు 29, ప్రభాతవార్తః రాష్ట్రంలో అరాచకపాలన రాజ్యమేలుతుందని వచ్చే ఎన్నికల్లో సాగనంపాలని మాజీ కేంద్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సోమలగుడూరు గ్రామంలో ఎమ్మీగనూరు మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ కె పార్థసారధిరెడ్డిని అయన పరామర్శించారు. అనంతరం రైతులకు కాసేపు మాట్లాడుతూ కర్నూలు జిల్లాను సస్యశామలంగా మార్చాలన్న సంకల్పంతో గుండ్రేవుల, వేదవతి, ఎల్‌ఎల్‌సి, అండర్‌గ్రౌండ్ పైపులైన్, ఆర్డీఎస్ కుడికాల్వ నిర్మాణపు ప్రాజెక్టులకు చంద్రబాబు హయాంలో జిఓలు తీసుకువస్తే జగన్ సర్కార్ నేడు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. జగన్ మూడు సంవత్సరాల పాలనలో వేలమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్ర ప్రదేశ్ మూడవస్థానంలో ఉండడం అధికార ప్రభుత్వానికి సిగ్గుగా లేదా అన్నారు. రాక్షసపాలనతో రైతులకు భరోసా లేకుండా పోయిందని ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని మండిపడ్డారు. ఈప్రభుత్వానికి ధనయజ్ఞం తప్పా జలయజ్ఞం ద్యాసలేదని ఆరోపించారు. పేదలకు కడుపునిండా అన్నంపెట్టె అన్నక్యాంటిన్లను కుప్పంలో చంద్రబాబు పర్యటన సందర్భంగా వైసీపీ శ్రేణులు విధ్వంసాలకు, అల్లర్లకు పాల్పడడం అప్రజాస్వామిక పాలనకు నిదర్శనమన్నారు. ఉద్యోగులు సిపిఎస్ రద్దుకోసం పోరాటం చేస్తుంటే ఉద్యమాన్ని అణిచివేసేందుకు పోలీసులు చేత నోటీలు జారీచేయడం సరికాదన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన సర్కార్‌కు ప్రజలే బుద్ధిచెబుతారని కోట్ల పేర్కొన్నారు.



## ఎట్టిపరిస్థితుల్లో రీఓపెన్ కాకూడదు

### - వ్యతిరేకవార్తలపై ప్రత్యేక దృష్టిపెట్టండి : జిల్లా కలెక్టర్

నంద్యాల, ఆగష్టు 29, ప్రభాతవార్తః ప్రజాస్పందన కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తులను ఎట్టిపరిస్థితుల్లోను రీఓపెన్ కాకూడదని స్వీకరించిన ఆర్జీలను బియాండ్‌ఎస్‌ఎల్‌ఎలోకి పోకుండా నాణ్యతతో గడువులోగ పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ జిల్లా అధికారులను అదేశించారు. సోమవారం స్పందన కార్యక్రమాన్ని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్వో పుల్లయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలు ఎట్టిపరిస్థితుల్లో పరిష్కారానికి నోచుకోవాలని సూచించారు. స్పందన వినతులను సంబంధిత అధికారులతో ఆర్జీదారులతో మాట్లాడి పరిస్కరించినట్లు పోటోలను స్పందన పోర్టల్‌లో అప్లోడ్‌చేయాలని సూచించారు. మొక్కుబడిగా సమస్యలు పరిస్కరిస్తే అర్జీదారులు సంతృప్తిచెందక మళ్లిమళ్లి దరఖాస్తులు సమర్పించే అవకాశం వుందని దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపాలని అదేశించారు. పెండింగ్‌లో ఉన్న 118 రీఓపెన్ కేసులు క్లియర్‌చేయాలని కలెక్టర్ అదేశించారు. వార్తపత్రికల్లో ప్రతిరోజు వచ్చే వ్యతిరేక వార్తలను సీరియస్‌గా తీసుకొని స్వయంగా పరిశీలించి యాక్షన్‌టెకెన్ రిపోర్టుతో పాటు రిజాయిండర్లు పంపాలని సంబంధిత



అధికారులను అదేశించారు. కోర్టుకేసులను సత్వరమే పరిస్కరించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో కొన్ని వినతులు మిడ్తూరు మండలం తలముడి నివాసి అహమ్మద్ ఉశేన్ సర్వేనం. 276/2బిలో తనకు 75 సెంట్ల భూమి ఉందని పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించాలని కోరారు. గడివేముల మండలం పెసరవాయి గ్రామస్థులు పెద్దసుబ్బరాయుడు, చిన్నసుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బయ్యల సర్వేనం. 212/217/218లలో 4.40 ఎకరాల పొలం ఉందని పట్టాదారు పాసు పుస్తకాలు ఇప్పించాలని కోరారు. పాణ్యం మండలం చెంచుకాలనికి చెందిన సాలి బాయి తన ఇళ్లు రెండుపోర్షన్లు 18వ జాతీయరహదారి విస్తరణలో ఇళ్ళను కోల్పోయానని ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదని, ప్రత్యామ్నాయ స్థలం కూడ చూపలేదని కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. కార్యక్రమంలో 15 మంది ఆర్జీదారులు తమసమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు.

## శ్రీగిరి మల్లన్న చెంత ఉప్పోంగుతున్న గంగమ్మ..

### : 10 రెడియల్ క్రస్ట్‌గేట్లతో కొనసాగుతున్న నీటివిడుదల



శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు29, ప్రభాతవార్త : శ్రీగిరి మల్లన్న చెంత గంగమ్మ ఉప్పోంగుతూ పొంగి పొర్లుతుంది. శ్రీశైలం రిజర్వయర్‌కు ఎగువ నుండి మరింత వరద నీరు తరలివస్తుండడంతో జలశయం ఇంజనీర్లు అత్యదిక క్యూసేక్కుల నీటిని అంచన వేస్తు శ్రీశైలం రిజర్వయర్‌కు ఉన్నా 12 గేట్లలో 10 గేట్లను 15 అడుగుల ఎత్తు మేరకు పెంచి దిగువ సాగర్‌కు కేవలం స్పిల్‌వే గుండా 3,75,680 క్యూసేక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. పరుగులిడుతున్న కృష్ణమ్మ తమ వంపుసోంపులను పరిచయం చేసుకుంటూ సందర్శకులను అకట్టుకుంటుంది. శ్రీశైలం డ్యాం నుండి ఎగిపడుతున్న అందాలను చూసేందుకు పర్యాటకుల రద్ది పెరుగుతుంది. జలశయం వరద నీటితో తోనికిసులాడుతుంది. శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్ల ద్వారా 68,850 క్యూసేక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 39,092 క్యూసేక్కుల నీరు, సుంకేసుల నుండి 90,222 క్యూసేక్కుల నీరు, హంద్రీ నుండి 4,905 క్యూసేక్కుల నీరు మొత్తం 2,03,069 క్యూసేక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. శ్రీశైలం రిజర్వయర్ సోమవారం సాయంత్రం 6గంటల సమయానికి నీటిమట్టం 884.20 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 210.9946 టియంసిలుగా నమొదు అయింది. అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్టాం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్. జెన్–కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 30,328 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా వచ్చిచేరుతన్న వరద నీటి ప్రవాహవేగం మరింత పెరిగితే జలశయం ఇంజనీర్లు క్రస్ట్‌గేట్ల ఎత్తును మరింత పెంచే అవకాశాలు ఉన్నాయి.

## సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

ఆదోనిలీగల్, ఆగస్టు29, ప్రభాతవార్త ; అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని బండిమిట్ట ప్రాంతంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ప్రతి గడపకు తిరుగుతూ ప్రజలకు నవరత్నాలతో పాటు ఇంటి పట్టాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నివర్గాల ప్రజలకు అందుతున్నాయాలేదా అని తెలుసుకోవడంజరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అందించడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య లక్ష్యమని చెప్పారు. అధికారం వచ్చిన మూడు సంవత్సరాల్లోనే ప్రజలకు 95 శాతం ఇచ్చిన హామీలు కాక అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం జరిగిందన్నారు. గత 14 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన టీడీపీ పార్టీ ప్రజలకు ఒరగబెట్టిందని ఏమీ లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజల వద్దకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేశారన్నారు. అమ్మ ఒడి, రైతు భరోసా, పింఛన్ల పెంపు, కుల వృత్తుల వారికి ఆర్థిక చేయూత, వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు, పంటల ఇన్సూరెన్స్ తదితర పథకాలను ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలతో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు బి.దేవా, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మధుసూదన్, డైరెక్టర్లు మటన్ మస్తాన్, మంజుల, ఏఈ నాగభూషణం, నరసింహులు, ఎంఎంజి గౌస్, ధర్మన్న, శ్రీలక్ష్మి, జిలేకాబి, చలపతి, మధు, మధుసూదన్‌శర్మ, కామాక్షి తిమ్మప్ప, కిట్టు, రహీం, కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, బాలాజీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారుల దాడులు (వార్త ప్రభావం)

- పంచముఖి ట్రేడర్స్‌లో రూ.7 లక్షల ఎరువులు సీజ్
- ఎరువుల రికార్డులు పరిశీలించిన అధికారులు



మంత్రాలయం ,ఆగస్టు 29, ప్రభాతవార్త: మండల పరిధిలోని కర్ణాటక సరిహద్దు గ్రామమైన మాధవరంలోని ఎరువుల దుకాణాలపై జిల్లా విజిలెన్స్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. విజిలెన్స్ అధికారులైన రూఫస్, నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఎరువుల దుకాణాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. సోమవారం అక్రమంగా కర్ణాటకకు వెళుతున్న ఎరువులు అన్న శీర్షిక ప్రభాతవార్తలో ప్రచురితమైన సంగతి పాఠకులకు తెలిసిందే. అందులో భాగంగా విజిలెన్స్ అధికారులు స్పందించి ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించారు. ముఖ్యంగా పంచముఖి ట్రేడర్స్, భీమ ట్రేడర్స్, బాలాజి ట్రేడర్స్, మారుతి ట్రేడర్స్, పాండురంగ ట్రేడర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల రికార్డులను పరిశీలించారు. అత్యధికంగా పంచముఖి ట్రేడర్స్‌లో సుమారు రూ.7,01,482 విలువచేసే 39.39 మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు విక్రయించ కుండా సీజ్ చేశారు. అదేవిధంగా పాండురంగ ట్రేడర్స్‌లో సుమారు రూ.11,992 విలువచేసే యూరియాను విక్రయించకుండా నిలుపుదల చేసి జాయింట్ కలెక్టర్ కోర్టుకు అప్పగిస్తున్నట్లు విజిలెన్స్ అధికారులు వెల్లడించారు. భీమ ట్రేడర్స్, మారుతి ట్రేడర్స్ దుకాణాలను తనిఖీ చేసి ఎరువు లను అధిక ధరలకు విక్రయించినా, కర్ణాటక రాష్ట్రా నికి తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణాల యజమానులను అధికారులు హెచ్చరించారు. వీరివెంట ఏడిఏ మహమ్మద్‌ఖాద్రి, ఏఓ గణేష్ తదితరులు ఉన్నారు.

## సచివాలయాలతోనే మెరుగైన సేవలు..

### - పార్టీలకు అతీతంగా అభివృద్ధి,సంక్షేమ ఫలాలు
### - రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

ఆలూరు/ఆలూరు రూరల్,ఆగష్టు 29,ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయాలతోనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారం మండల పరిధిలోని పెద్దహోతూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు మంత్రి జయరాంకు పూలమాల, శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా మంత్రి గ్రామ సచివాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ మహాత్మ గాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయాలతోనే సాకారమైందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సచివాలయం, వాలంటరీ వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. నవరత్నాల పథకాలను ప్రజలందరికి చేరవేసి పేదల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా సిఎం జగన్ సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. పెద్దహోతూరు గ్రామంలో మూడేళ్ల పాలనలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాల రూపంలో రూ. 24.70 కోట్లు లబ్దిదారుల ఖాతాల్లోకి జమచేయడం జరిగిందన్నారు. గత తెదేపా హయాంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీలు సిఫారసు చేస్తే తప్ప మంజూరు చేసేవారుకారని మంత్రి అన్నారు. మంత్రి సోదరులు గుమ్మ నూరు నారాయణ స్వామి, జడ్‌పిటిసి ఏరూరు శేఖర్, గ్రామ సర్పంచ్ లక్ష్మన్న, వైస్ ఎంపిపి శ్రీరాములు, ఎంపిటిసి దేవరాజ్, మండల కన్వీనర్ వీరేష్, మాజీ జడ్‌పిటిసి రామ్ భీమనాయుడు, ఎంపిడిఓ అల్లాబకాష్, వైకాపా నాయకులు సూరి, కేశవ, రమేష్‌నాయుడు, శీను, కుమార స్వామి పాల్గొన్నారు.



## 48 గంటల్లో దొంగతనం కేసును చేధించిన పోలీసులు

- రూ.83 లక్షలు విలువ చేసే బగారం, వెండి ఆభరణాలు స్వాధీనం
- ముగ్గురు అరెస్ట్, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం
- సాంకేతిక పరిజ్ఞానంతోనే కేసు చేధింపు ; డీయస్పీ వినోద్‌కుమార్



ఆదోనిటౌన్, ఆగస్టు29, ప్రభాతవార్త ; పట్టణంలోని షరాఫ్‌బజార్‌లో జబ్బర్ జ్యువెలరీషాపులో ఈనెల 27వ తేదీన తెల్లవారుజామున జరిగిన దొంగతనం కేసును వన్‌టౌన్ పోలీసులు 48 గంటల్లోనే చేధించారు. ఈ మేరకు సోమవారం స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో స్వాధీనం చేసుకున్న రూ.83 లక్షలు విలువ చేసే బంగారం, వెండి ఆభరణాలు, ఒక బైకును, ముగ్గురు నిందితులను అదుపలోకి తీసుకున్నారు. వివరాలను డీయస్పీ వెల్లడించారు. శనివారం తెల్లవారుజామన 3 గంటల సమయంలో ముగ్గురు యువకులు బార్‌పేటకు చెందిన అబ్దుల్‌ఫయాజ్ కురేసీ, ఫరసామల్లకు చెందిన షేక్ హుసేన్, గోకరిజెండాకు చెందిన దూదేకుల హాఫీజ్‌రహమాన్‌లు డూప్లికేట్ తాళాలతో షాపును తెరిచి అందులో ఉన్న 1250 గ్రాములబంగారం ఆభరణలను, 10 కేజీల వెండి ఆభరణాలు దొంగలించారని చెప్పారు. ఆభరణాలను దొంగలించడమే గాకుండా దొంగతనం అంతుచిక్కకుండా సీసీ కెమెరా డీవీఆర్‌ను మాయం చేశారు. అలాగే డాగ్‌క్లూజ్, ఫింగర్ ప్రింట్లు దొరకకుండా ఉండేందుకు షాపు మొత్తం కారంపొడి చల్లి వెళ్లిపోయారని తెలిపారు. షాపు యజమాని రాయచూరు ఒకార్‌అహ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వన్‌టౌన్ పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో 48 గంటల్లోనే కేసును చేధించినట్లు చెప్పారు.

**- పట్టుబడిన వారిలో ఓ దొంగ గతంలో పనిచేసిన షాపు గుమస్తా..** పట్టుబడిన వారిలో దొంగ దూదేకుల షఫీజ్‌రహమాన్ అనే యువకుడు గతంలో ఆ జ్యువెలరీ షాపులో పనిచేస్తుండేవాడు. మూడు నెలల క్రితం పనిమానేశాడు. ఆ షాపులోనే అన్ని గమనిస్తూ షాపు తాళాలను చాకచక్యంగా సేకరించి డూప్లికేట్ కోసం బెంగళూరులో తాళాలను చేయించారు. దీంతో ఆ తాళాలతో షాపును తెరిచి ఫయాజ్ అనే యువకుడు లోపలికి వెళ్లి ఆభరనాలను దొంగలించాడని తెలిపారు. మరో ఇద్దరు బయట కాపలాగా ఉన్నారని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం, ఇన్ఫర్మేషన్‌తో 48 గంటల్లోనే వన్‌టౌన్ సీఐ విక్రమ్‌సింహా, ఎస్ఐ పీరయ్య, సిబ్బంది హాజీబాషా, శేఖర్‌బాబు, రామచంద్ర, నరేంద్ర, సురేష్, వెంకటేష్‌లు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితులుగా గుర్తించి, వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.83 లక్షలు విలువ చేసే బంగారం, వెండి ఆభరణాలు, ఒక బైకును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పోలీస్ సిబ్బందిని డీయస్పీ అభినందించారు. నిందితులను రిమాండ్‌కు పంపి రికవరీ చేసిన ఆభరణాలను కోర్టుకు అందజేసినట్లు డీయస్పీ తెలిపారు.

**- గ్రిల్ గేటును ఏర్పాటు చేసుకోవాలి**

షరాఫ్‌బజార్‌లో దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ఒక గ్రిల్ గేటును ఏర్పాటు చేసి అందుకు ఒక వాచ్‌మెన్‌ను పెట్టుకోవాలని జ్యువెలరీ షాపు యజమానులకు సూచించారు. ప్రతిఒక్క షాపు ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు.

**- పెండింగ్ దొంగతనం కేసులను త్వరలోనే చేధిస్తాం**

పట్టణంలో 1, 2, 3వ పట్టణ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో జరిగిన ఆరు దొంగతనం కేసులను త్వరలోనే చేధిస్తామని డీయస్పీ వినోద్‌కుమార్ తెలిపారు. ఇటీవల కాలంలో ముగ్గురు సీఐల పరిధిలోనే ఏడు దొంగతనం కేసులు జరగగా, ఒక కేసును చేధించారు. వన్‌టౌన్‌లో ఒక కేసు, టూటౌన్‌లో రెండు కేసులు, త్రీటౌన్‌లో మూడు కేసులు, అలానే ఉండిపోయాయి. ఈ కేసులను నెలలు గడిచినా ఏధించలేకపోవడంతో పోలీసు శాఖపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోందని తెలుస్తోంది. మిగిలిన రాబరీ కేసులను కూడా త్వరితగతిన చేధించాలని ప్రజలు కోరుతున్నారు.

# భయం గుప్పెట్లో ఒకటో తేదీ..

(మొదటి పేజీ తరువాయి)

ఇది గాక తాజాగా సచివాలయ సిబ్బంది వచ్చి చేరారు.. వారికి సీపీఎస్ అమలవుతుంది.. గతంలో జరిగిన ఉద్యమాలలో అత్యధిక సంఖ్యలో ఉద్యోగులు, ముఖ్యంగా టీచర్లు ఈ జిల్లా నుంచి ఎక్కువ శాతం మంది పాల్గొన్నారు..దీంతో ప్రభుత్వం ఉమ్మడి తీర్పుపై ప్రత్యేకంగ నిఘా పెట్టింది.. కేవలం ఏపీలోనే కాదు రేశవ్యాప్తంగా సీపీఎస్ అమల్లోకి వచ్చింది.. కానీ ఇటీవల చత్తీస్‌గడ్, రాజస్థాన్ తిరిగి ఓపిఎస్ అమలు చేసాయి.. దీనిని ఆసరాగా తీసుకుని తమకు కూడా ఇది కావాలంటున్నాయి.. ఉద్యోగ సంఘాలు, ఇలాంటి నేపథ్యంలో ప్రభుత్వ మంత్రివర్గ ఉపసంఘం రెండుసార్లు ఈ నెలలో చర్చలు జరిపింది.. కానీ ఇవి విఫలమయ్యాయి.. అంతేకాక ప్రభుత్వం ఉద్యోగులను విభజించు పాలించు పాలసీ కింద సంఘాలను విడదీసి చర్చలు జరిపింది..అయినా అక్కడ కూడా విఫలమ య్యాయి.. దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు సీపీఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని కోరుతూ సెప్టెంబరు ఒకటో తేదీన చలో అమరావతి పిలుపునిచ్చాయి.. పైగా మిలీనియం మార్చ్ అంటూ పేరు పెట్టారు.. అంటే వేల సంఖ్యలో ఉద్యోగులు వస్తారు. ఇది జరిగితే పూర్తిగా ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం పరువు పోయినట్టే.. మిలీనియం మార్చ్ విరమించు కోవాలని మంత్రులు, ఎంఎల్ఏలు ఎక్కడికక్కడ తమ నియోజకవర్గంలలో నచ్చ చెప్తున్నారు.. కానీ ఎప్పుడైతే ప్రభుత్వం ఉద్యోగ సంఘాలను విడదీసి చర్చలు జరిపిందో, దానికి తోడు ఉద్యోగ సంఘ నాయకుడు వెంకటరామిరెడ్డి హైకోర్టు, ఎన్నికల కమీషన్లపై ఆరోపణలు చేసారో అప్పటి నుంచి ఉద్యోగ సంఘాలు కూడా విడిపోయి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నాయి.. ఆరు నూరైనా మిలీనియం మార్చ్ చేసి తీరుతామని ప్రకటించాయి..ఈ మేరకు ఏర్పాట్లు చేసుకున్నారు..

దీంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుగా స్థానిక పోలీసు స్టేషన్ అనుమతి లేనిదే ఎవరికి హోటల్ గదులు కేటాయించకూడదని, రాష్ట్ర వ్యాప్తంగా నోటీసులు జారీ చేసింది.. అలాగే ఇంటిలీజెన్సు అధికారులు, స్థానిక పోలీసు స్టేషన్ సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగుల ఇండ్లకు వెళ్తూ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు.. ఉద్యోగులు చేసే ఉద్యోగం ఏమిటీ వారి కుటుంబానికి రాజకీయ చరిత్ర ఉందా, ఉంటే ఏ పార్టీకి చెందినవారు..అంటూ తదితర వివరాలను సేకరిస్తూ చేతులకు, బుర్రలకు పదును పెడుతున్నారు. మరి కొందరు పోలీసులు తమ అనుమతి లేకుండా బయటకు కూడా వెళ్లవద్దంటూ మౌలిక ఆదేశాలు జారీ చేస్తున్నారు..దీనిని ఉద్యోగ సంఘాలు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.. గతంలో సీపీఎస్ పోరాటంపై పిలుపునిచ్చినప్పుడు మిగిలిన ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు పట్టించుకోకపోయిన ఉపాధ్యాయులు మారువేశాలు వేసుకుని మరీ విజయవాడ వెళ్లి తమ సత్తా చాటారు. దీంతో ప్రభుత్వం అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది.. ఒకటో తేదీకి మరో మూడు రోజులు సమయం ఉంది.. దీంతో కొందరు ఉద్యోగులు అయితే సిక్‌లీవ్ పెట్టి బయటికి వెళ్లిపోయారు. ఒక విధంగా చెప్పాలంటే తెలంగాణకి, బెంగుళూరు, తిరుపతి లాంటి మహానగరాలకు వెళ్లిఉంటారు.. ఒకటో తేదీకి ప్రయాణికుల రూపంలో వాళ్ల విజయవాడకు చేరుకునే అవకాశం ఉంది. ఇలాంటి వారిని ఆపడం ప్రభుత్వానికి కూడా సాధ్యం కాదు.. పోలీసులకు సాధ్యం కాదు.. మరి కొందరు ఉద్యోగులు ఏదో విధంగా విజయవడ చేరుకునే సొంత ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలుస్తోంది.. ముఖ్యంగా సిపిఐ, సిపిఎంలకు చెందిన యూటీఎఫ్, ఐఎస్‌టీయూ, ఎస్‌టియూ తదితర ఉపాద్యాయ సంఘాలు చాలా పట్టుదలగా ఉన్నాయి.. దీనికి తోడు కొత్తగా ఉద్యోగాల్లో చేరిన సచివాలయ ఉద్యోగులు కూడా తాము సైతం ఈ ఉద్యమానికి సై అంటున్నారు.. ఎందుకంటే వారు కూడా ప్రభుత్వ ఉద్యోగులు అయిపోయారు.. ప్రభుత్వ పేస్కేల్ తీసుకుంటు న్నారు.. దీనితో ఆందోళన చేసే వారి సంఖ్య పెరిగిందని చెప్పవచ్చు.. వీరందరినీ ఎన్ని రోజులు ముందస్తు అరెస్టు చేయగలుగుతారు..ఒకవేళ అరెస్టు చేసినా వీరిని ఎక్కడ ఉంచాలో తెలియని పరిస్థితి.. ఆరు నూరైనా ప్రభుత్వం రాజద్రోహం కేసులు పెట్టినా తామా మిలీనియం మార్చ్ చేసి తీరుతామని అన్ని ఉద్యోగ సంఘాలు ప్రకటించాయి.. మంత్రి వర్గ ఉప సంఘం ప్రతినిధి బొత్స సత్యనారాయణ ఉద్యోగులకు నచ్చ చెప్పారు.. బెదిరించారు.. అయినా ఉద్యోగులు లొంగలేదు.. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి సెప్టెంబరు ఒకటో తేదీ అంటేనే భయం పట్టుకుంది..అందుకే రాష్ట్ర వ్యాపంగా శనివారం నుంచి ప్రభుత్వ ఉద్యోగులపై ఇంటిలిజెన్సు,పోలీసు వర్గాల ఆరా మొదలైంది..జ వారు ఎక్కడికి వెళ్తున్నారు.. ఉద్యోగాలకు ఎప్పుడు వెళ్తున్నారు.. ఎప్పుడొస్తు న్నారు.. ఎవరెవరితో చర్చలు జరుపుతున్నారు.. ఎక్కడైనా హోటల్‌లో రూములు బుక్ చేసారా.. తదితర అన్ని వివరాలు కూపీ లాగుతున్నారు.. ఒక విధంగా చెప్పాలంటే సచివాలయ ఉద్యోగి మొదలు అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులపై నిఘా, నిఘా, నిఘా.. కానీ ఇవేమి తమకు లెక్కలేదు.. తమ డిమాండ్ల సాధన కోసం అవసరమైతే న్యాయస్థానానికి వెళ్లి అనుమతి తెచ్చుకుంటామనీ ఉద్యోగ సంఘాలు తేల్చిచెప్పేసాయి.. ఒకటో తేదీ మిలీనియం మార్చ్ జరిగితే పరువు పోయినట్లేనని దీనిని అడ్డుకోవాలని ముఖ్యమ ంత్రి జగన్ ఆదేశాలు జారీ చేస్తున్నారు.. ఇప్పటికే పలు చోట్ల ఉద్యోగులను అదుపులో ఉండుకోవడంతో పాటు వారి వాహనాలను సైతం స్టేషన్‌లో ఉంచినట్లు తెలుస్తోంది.. ఒకటో తేదీన మిలీనియం మార్చ్ జరిగితే ఒక ప్రభుత్వం పరువు గంగలో కలిసినట్టేనని చర్చించుకుంటున్నారు..

## కొలత తగ్గిందా... కొరడాయే

–తూనికలు,కొలతల ఇన్‌స్పెక్టర్

**జూపాడుబంగ్లా , ఆగస్టు 29, ప్రభాతవార్త:** తూనికలు, కొలతల శాఖ అధికారులు ప్రజలు మోసపోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో రేషన్ డీలర్ల ఎల్క్ట్రానిక్ కాటాలకు ప్రామాణిక ముద్రలు వేసేందుకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని సోమవారం తూనికలు కొలతల శాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా తూనికల కొలతల ఇన్‌స్పెక్టర్ అనిత మాట్లాడుతూ తక్కువ తూకం, తక్కువ కొలతలు వేస్తూ వస్తువులపై ముద్రించిన ధరలకు మించి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తూనిక రాళ్లకు ప్రతి రెండేళ్ళకోసారి తూనికలు,కొలతల శాఖ నుంచి ప్రామాణిక ముద్రలు వేయించుకోవాలన్నారు. ఇందుకు కొంత నగదును తూనికలు కొలతల శాఖకు ఫీజు రూపంలో చెల్లించాలన్నారు. అదే ఎల్క్ట్రానిక్ కాటా అయితే ఏడాది ఒకసారి తనిఖీలు చేయించుకుని స్టాంపులు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైయి డిప్యూటీ తహాశీల్ధార్ మీనాకుమార్, తూనికలు, కొలతల శాఖ టెక్నికల్ అసిస్టెంట్ ఖాజా ఉశేన్, డీలర్లు పాల్గొన్నారు.

## ఉత్సవాల్లో తప్పుడు ప్రచారం మానుకోవాలి

**వెల్దుర్తి,ఆగస్టు29,ప్రభాతవార్త :** వినాయక చవితి ఉత్సవాల్లో తెదేపా చేస్తున్న తప్పుడు ప్రచారం మానుకోవాలని పట్టణ వైకాపా కార్యదర్శి వెంకటనాయుడు అన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ వినాయకచవితి మండపాలకు డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రతిపక్షాలు చెప ్పడం సిగ్గుచేటన్నారు.ఎక్కడైనా వసూలు చేసు_న్నారో నిరూపించాలన్నారు.లేనిపక్షంలో బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.దేవున్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్న తెదేపాను ప్రజలు సహించరన్నారు.

## ముగిసిన ఐటిఐ ఇంటర్వ్యూలు

**ఆలూరు రూరల్,ఆగస్టు 29,ప్రభాతవార్త :** ఆలూరులోని ప్రభుత్వ ఐటిఐ నందు రెండోవిడత సోమవారం జరిగిన ఇంటర్వ్యూలను ప్రిన్సిపల్ రాజశేఖర్ ఆన్‌లైన్‌లో అప్లై చేసుకున్న విద్యార్థుల సర్టిఫికేట్లను మెరిట్ జాబితా ఆధారంగా ఒరిజినల్ సర్టిఫికేట్లను పరిశీలించారు. ఎలక్ట్రిషన్,డీజిల్ మెకానికల్,డ్రాఫ్ట్‌మ్యాన్ సివిల్,విల్డర్,డ్రస్ మేకింగ్,కంప్యూటర్ గల వివిధ కోర్సుల్లో ప్రవేశానికి సెలెక్ట్ అయిన విద్యార్థులు మంగళవారం కళాశాలకు రావాలని విద్యార్థులకు తెలిపారు.ఐటిఐ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీమఠం హుండీ ఆదాయం రూ.2.78 కోట్లు

**మంత్రాలయం,ఆగస్టు 29,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఆగస్టు నెలకుగాను రూ.2,72,91,586 హుండీ ఆదాయ వచ్చినట్లు మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు సోమవారం విలేకరులకు తెలిపారు.అదేవిధంగా బంగారం 65 గ్రాములు,వెండి 1150 గ్రాములు భక్తులు స్వామికి సమర్పించినట్లు చెప్పారు.ఈ హుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నట్లు వెల్లడించారు.

## బాల్యవివాహాలను అరికట్టాలి

– సీనియర్ న్యాయవాది సావిత్రి

**హొళగుంద,ఆగస్టు 29,ప్రభాతవార్త :** బాల్యవివాహాలను అరికట్టాలని సీనియర్ న్యాయవాది సావిత్రి,కళాశాల ప్రిన్సిపల్ సుబ్రమణ్యంలు అన్నారు. టిఎన్ఎస్ఎఫ్ ఆద్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓ చెల్లెమ్మ జరజాగ్రత్త అంటూ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మహిళా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ అమ్మాయిలపై అత్యాచారాలను అరికట్టాలన్నారు. ఉన్నత చదువులు చదువుకుని తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. మహిళలపై వివక్షత చూపరాదన్నారు. మహిళలు ఏదైన సమస్య వస్తే కుంగిపోకుండ ఆ సమస్యను ధైర్యంగా ఎదుర్కొని పరిష్కరించుకోవాలన్నారు. అమ్మాయిలు అన్నిరంగాల్లో ముందుండాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ తాలుక సమితి సభ్యుడు వెంకటేష్,మండల కార్యదర్శి మల్లికార్జున,మండల అధ్యక్షుడు నాగరాజు,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శ్రీహరి,కళాశాల అధ్యాపకులు,మహిళా విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలో తెలుగుభాష దినోత్సవ వేడుకలు

**వెల్దుర్తి,ఆగస్టు29,ప్రభాతవార్త :** స్థానిక జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో సోమవారం తెలుగుభాష దినోత్సవ వేడుకలు పాఠశాల హెచ్ఎం విజయకుమారి అధ్యక్షతన నిర్వహించారు.తెలుగు వ్యవహారిక భాష పితామహుడు గిడుగు వెంకటరామ్మూర్తి చిత్రపటానికి ఆమె ఉపాధ్యాయులు,విద్యారినీలతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విద్యారినీలు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.తెలుగుభాష గురించి హెచ్ఎం,ఉపాధ్యాయులు వివరించారు.

## నందమూరి హరికృష్ణ వర్ధంతి

**ఆస్పరి,ఆగస్టు 29,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తనయుడు మాజీ శాసనసభ్యులు నందమూరి హరికృష్ణ 4వ వర్ధంతి వేడుకలు సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో టిడిపి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా తొగలగల్ సర్పంచ్ ఆంజనేయ,సతీష్‌కుమార్,టిడిపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి హరికృష్ణ తెలుగు సినిమా నటుడిగా,రాజకీయ నాయకుడిగా ఎదిగిన మహానీయుడని కొనియాడి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు వీరేష్,టిడిపి మండల సహాయ కార్యదర్శి రాజశేఖర్,టిడిపి నాయకులు ఈశ్వర్,రామకృష్ణ,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

**వెల్దుర్తి,ఆగస్టు29,ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ మద్యం దుకాణం వెనుక భాగంలో 45 సంవత్సరాలు గల గుర్తుతెలియని వ్యక్తి సోమవారం మరణించాడు.ఇతను గత కొంతకాలంగా బిక్షాటన చేస్తూ జీవనం సాగించేవాడని సమాచారం.అయితే ఇతను మద్యం దుకాణం వెనుక భాగంలో కిందపడటంతో ప్రాణాలు వదిలాడు.ఈ విషయాన్ని సమీపవాసులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకొని విచారణ చేపట్టారు.

## తప్పుడు కేసులు పెట్టడం మంచిది కాదు

– డోన్ తెదేపా ఇంచార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి

**ప్యాపిలి,ఆగస్టు29,ప్రభాతవార్త :** తెదేపా కార్యకర్తలపై ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అండతో వైకాపా నాయకులు తప్పుడు కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారని డోన్ తెదేపా ఇంచార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి అన్నారు.ప్యాపిలి పట్టణంలో సోమవారం తెదేపా ఆధ్వర్యంలో మాజీ ఎంపిపి ఆర్ఇ రాఘవేంద్ర అధ్యక్షతన బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు.ఈ బాదుడే బాదుడుకు తెదేపా జిల్లా అధ్యక్షులు గౌరువెంకటరెడ్డి, బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే బిసి.జనార్థన్‌రెడ్డి,తెదేపా రాష్ట్రకార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్, జిల్లాసమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ధర్మారం సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం మోసాలకు అడ్డాగా మారిందన్నారు.ప్యాపిలిలో రోడ్డు వెడల్పు చేస్తామంటూ 6 నెలలు అయినా ఇంకా పనులు కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నార న్నారు. మంత్రి బుగ్గన డోన్‌లో రోడ్ల వెడల్పు అంటూ గ్రాఫిక్స్ చేయడం తప్ప అభివృద్ధి చేయరన్నారు.ఈ ప్రభుత్వంలో గంజాయి,నాటుసారా బెల్లం సరఫరా ఎక్కువ జరుగుతుందన్నారు.పోలీసులు అసాంఘిక కార్యకలాపాల పట్ల పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య,పట్టణ అధ్యక్షులు చిన్నసుంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**హాలహర్వి,ఆగస్టు 29,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నిట్రవట్టి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని సోమవారం ప్రధానోపాధ్యాయుడు ఎస్‌వి నారాయణస్వామి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎస్‌వి నారాయణ స్వామి మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ అలహాబాద్‌కు చెందిన ఓ మధ్య తరగతి కుటుంబంలో 1902 ఆగస్టు 29న ధ్యానచంద్ జన్మించాడన్నారు. ఈయన క్రీడాచరిత్రలో గొప్ప హాకీ ప్లేయర్‌గా గుర్తింపు పొంది మూడుసార్లు గెలిచి బంగారు పతకాన్ని అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ స్ఫూర్తిని ఎంతోమందిలో పెంపొందించుకోవడానికి క్రీడల పట్ల ఆసక్తి కలగడానికి ఆయన జయంతి రోజున జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించామని తెలిపారు. నిట్రవట్టి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చెస్‌బాల్ మరియు స్టాప్‌బాల్ క్రీడలందు జాతీయ స్థాయిలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా జాతీయ క్రీడా దినోత్సవం హాకీ మా ంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా గ్రామ యూత్ సభ్యులు వద్దే చిన్న గాదిలింగప్ప,హెచ్ బసవరాజు ఆద్వర్యంలో హెచ్ఎం ఎస్‌వి నారాయణ స్వామికు వ్యాయామ ప్రధానోపాధ్యాయులు జి వీరన్న,తరగతి ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా రూ.18వేలు విలువైన క్రీడా సామాగ్రిని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంటనమోదుతోనే ప్రభుత్వ పథకాలు వర్తింపు

**దేవనకొండ,ఆగస్టు 29,ప్రభాతవార్త :** మండలంలోని రైతులు తాము సాగుచేసిన పంటలు ఈక్రాప్ బుకింగ్ చేసుకుంటేనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని కుంకనూరు గ్రామ పొలిమేరలో పంటనమోదు కార్యక్రమంను తహశీల్దార్ సుదర్శనం,ఏఓ సురేష్‌బాబు,ఎంపిడిఓ ఇదృష్ భాషలు కలిసి తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ సుదర్శనం మాట్లాడుతూ ప్రతిరైతు ఈనెల 5వ తేదీతోపు పంటనమోదు చేసుకోవాలన్నారు. అందరు విఆర్ఓలు,విఆర్ఏలు జాయింట్ అజమాయిషీ చేయవలెనని సూచించారు. ఏఓ సురేష్‌బాబు మాట్లాడుతూ మండలంలో 70,000 ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేయగా ఇప్పటివరకు 48,000ఎకరాలు పంటనమోదు చేయడం జరిగిందని తెలిపారు. పిఎం కిసాన్,ఈకెవైసి ఆగస్టు 31లోగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రంగన్న,విహెచ్ఏలు మునిస్వామి,సలీం పాల్గొన్నారు.

## ఘనంగా మాతృభాషా దినోత్సవం

**చిప్పగిరి,ఆగస్టు 29,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చిప్పగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతృభాషా దినోత్సవ వేడుకలు హెచ్ఎం రఘునాథ్,తెలుగు ఉపాధ్యాయులు కావేరి రంగనాయకులు,పూల రామాంజనేయులు,కె ఆదిలక్ష్మిల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం తెలుగు భాషను ఉన్నత శిఖరాలకు చేర్చిన మన గిడుగు వెంకట రామమూర్తి జయంతి,హాకీ క్రీడాకారుడు ధ్యానచంద్ జయంతి సందర్భంగా 100మంది మహానీయుల చిత్రపటాలను విద్యార్థుల చేతపట్టించి వారు చేసిన సేవలను విద్యార్థుల చేత చదివించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధులను,శాస్త్రవేత్తలను మహానీయులను సమాజానికి సేవలు అందించిన ప్రతిఒక్కరిని స్మరించుకోవాలని వారి అడుగుజాడల్లో మనమందరం నడవాలని విద్యార్థులకు సూచించారు. మన మాతృభాష అయిన తెలుగు భాషపై ప్రతిఒక్క విద్యార్థి కూడ అనర్గళంగా మాట్లాడే విధానం అలవర్చుకోవాలన్నారు. మాతృభాష తల్లిపాలవంటిదని పరభాష పోతపాలవంటిదని మాతృభాష యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు తెలిపారు. గతంలోనే శ్రీకృష్ణదేవరాయలు దేశ భాషలందు తెలుగు లెస్స అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎండి ఫరూక్,కేశవనాథ్,సుధాకర్, జాన్సన్,సుభాషిని, రాజ్యలక్ష్మి, నయోమి,నాగార్జున, గోవిందప్ప పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాష దినోత్సవం

**నందికొట్కూరు,ఆగస్టు 29,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు బాష దినోత్సవ వేడుకలను కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్,యం.అన్వర్‌హుశ్శేన్ మాట్లాడుతు తెలుగు భాష ప్రపంచంలోనే ఒక గొప్ప స్థానాన్ని అక్రమించిందని, చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా గత మెంతో ఘన కీర్తి కలవాడా అని మన భాష కీర్తించబడిందని, ఆయుష్షును పెంచే భాష ఏదన్న ఉందంటే అది ఒక్క తెలుగేనని బాష గొప్ప దనాన్ని ఔన్నత్యాన్ని చాటి చెప్పే విధంగా మనమంతా తెలుగు తల్లి ముద్దు బిడ్డలై తెలుగు బాషకు సేవ చేసి అంతరించకుండా చూడాల్సిన భాధ్యత మనపై ఉందన్నారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతు మన రాజ్యాంగంలో భాషలకు ప్రముఖ స్థానం ఇవ్వబడిందని, తెలుగు బాషకు ప్రాచీన బాషా గౌరవం దక్కిందని అందుకు మనం అంత గర్వపడాలని, అన్ని బాషలు సమానమేనని దేశాభివృద్ధి జరగాలంటే అది బాషాభివృద్ధి వల్లే సాధ్యమవుతుందన్నారు. జాతీయ భాష హిందీతో పాటు మన ప్రాంతీయ భాష తెలుగును కూడా సమానంగా చూడాలన్నారు. ముందుగా రాష్ట్ర భాష అభివృద్ధి చెందినపుడే అది దేశ బాషకు తోడ్పడుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో డా.రఘుపతిరెడ్డి, ఐక్యూఏసి కో-ఆర్డీనేటర్ తాజుద్దీన్, డా.రాజశేఖర్‌రెడ్డి,డా.ఎస్.మోహన్‌మురళీ, ఖాజాహుశ్శేన్, భాస్కర్, డా.అమరావతి, డా.చిట్టెమ్మ, డా.శాలిసాహెబ్, డా.అమరావతి, గోవిందరాజులు, శ్రీమతి లక్ష్మీదేవి, ఎన్.ఎస్ఎస్.అధికారి అమర్నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ 45వ జిల్లా ప్లీనరీకి బయలుదేరిన హొళగుంద నాయకులు

**హొళగుంద,ఆగస్టు 29,ప్రభాతవార్త :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కర్నూలు జిల్లా 45వ జిల్లా ప్లీనరీ పత్తికొండలో జరుగుతుండడంతో ఈ సమావేశాలకు హొళగుంద నుండి ఎస్ఎఫ్ఐ నాయకులు సోమవారం బయలుదేరి వెళ్లారు. జిల్లా నాయకులు మల్లికార్జున,మండల అధ్యక్ష,కార్యదర్శులు గురుప్రసాద్,పరమేష్‌లు మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొన్న సమస్యల పోరాటానికి 29,30వ తేదీల్లో పత్తికొండలో జరుగుతున్న ప్లీనరీ సమావేశాలకు వెళ్తున్నామని తెలియజేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో అవలంభిస్తున్న మార్పుల వల్ల పేద,బడుగు,బలహీన వర్గాల పిల్లలకు విద్య అందని ద్రాక్షగా మారిందని ఈ సమస్యలపై పోరాటానికై ఈ సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు మహేంద్ర,మహాన్తేష్,కళింగ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయానికి విరాళం అందించిన జడ్‌పిటిసి

**చిప్పగిరి,ఆగస్టు 29,ప్రభాతవార్త:** ఆలూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న జలకంఠేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి జడ్‌పిటిసి విరుపాక్షి రూ.50వేలు విరాళం ఇవ్వడం జరిగింది. సోమవారం ఆలూరు గ్రామపెద్దలు నారాయణ,అనిల్,వెంకటేష్,అనునప్పతో పాటు పెద్దలు చిప్పగిరి జడ్‌పిటిసి వద్దకు వచ్చి తమ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దేవాలయానికి తమవంతు సహాయం చేయవలసిందిగా జడ్‌పిటిసి విరుపాక్షిని కోరగా జడ్‌పిటిసి విరుపాక్షి తనవంతు సహాయంగా రూ.50వేలు అందచేయడం జరిగింది. విరాళం అడిగిన వెంటనే రూ.50వేలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా స్పోర్ట్స్,మాతృభాష దినోత్సవం

**దేవనకొండ,ఆగస్టు 29,ప్రభాతవార్త :** క్రీడా దినోత్సవం,మాతృభాష దినోత్సవం సోమవారం మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ధ్యాన్‌చంద్,గిడుగు రామమూర్తిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కేక్‌కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్య క్రమంలో పిడి చందునాయక్,భాను,వరప్రసాద్‌రెడ్డి,హీమాకుమార్,ప్రమీల ,చంద్,ఎల్లస్వామి, అయ్యన్న, సుబ్రమణ్యం,భాషా,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వార్డు వాలంటీర్లకి దరఖాస్తు చేసుకోండి- కమిషనర్

ఎమ్మిగనూరు ఆగష్టు 29 ప్రభాతవార్తః

ఎమ్మిగనూరు పట్టణంలో కాలిగా ఉన్న వార్డు వాలంటీర్లకి దరఖాస్తులు చేసుకోవాలని నిరుద్యోగులకు మునిసిపల్ కమిషనర్ క్రిష్ణ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు, ఈసందర్భంగా మునిసిపల్ కమిషనర్ క్రిష్ణ మాట్లాడుతూ ఈనెల 30నుండి వచ్చే నెల 02వ తేది వరకు నిరుద్యోగులు ఎపి వాలంటీరి వైబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోని దరఖాస్తు చేసుకోన్న వారికి వచ్చే నెల 5వ తేదిన మునిసిపల్ కార్యలయంలో మౌఖిక పరిక్ష నిర్వహిచడం జరుగుతుందని తెలిపారు, ఈ అవకాశాని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు,

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఆదోనిలీగల్, ఆగస్టు29, ప్రభాతవార్త ;** చిన్నపిల్లలకు వ్యాపించే సీజనల్ వ్యాధుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని 'షాషా' నర్సింగ్ హోం అధినేత ప్రముఖ చిన్నపిల్ల వైద్యనిపుణులు డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. జలుబు, దగ్గు, జ్వరం లాంటివి పిల్లలకు సాధారణంగా వస్తాయన్నారు. దోమల వల్ల మలేరియా, డెంగ్యూవ్యాధులు వ్యాపిస్తాయని, వ్యాధి లక్షణాలు ఉన్నప్పుడు నిర్లక్ష్యం చేయకుండా పిల్లల డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. వేడి చేసి చల్లార్చిన నీటిని తాగించాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్‌లను వాడాలన్నారు. వ్యాధి ముదిరితే కష్టమవుతుందని, నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. అజాగ్రత్త వల్ల పిల్లల ప్రాణాలకే ప్రమాదమన్నారు. వాతావరణం వల్ల వివిధ రకాల జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. పరిసరాల పరిశుభ్రత చాలా అవసరమన్నారు.

## మట్టి గణపతులు పంపిణీ

**ఆదోనిటౌన్, ఆగస్టు29, ప్రభాతవార్త ;** పట్టణంలోని వీరశైవ కళ్యాణ మండపంలో ఆర్ఆర్‌జీ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు తిమ్మన్నగౌడ కుటుంబ సమేతంగా సోమవారం ఉచితంగా మట్టి వినాయకుడిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిమ్మన్నగౌడ మాట్లాడుతూ గత 12 యేళ్ల నుంచి మట్టి వినాయకులను భక్తిశ్రద్ధలతో తయారు చేయించి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఐదు నదుల నీరు, మట్టి, బంకమట్టి, ఆవుపాలు, పెరుగు, నెయ్యి, పంచామృతంతో 2 వేల విగ్రహాలను తయారు చేసి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరు మట్టి విగ్రహాలను పూజించి కాలుష్యరహిత సమాజాన్ని నిర్మించాలని తెలిపారు. మట్టి విగ్రహాలను వాడడం వల్ల వాతావరణం, నీటి కాలుష్యం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలు

**ఆదోనిలీగల్, ఆగస్టు29, ప్రభాతవార్త ;** అమరావతి పాఠశాలలో గిడుగు రామ్మూర్తి పుట్టిన రోజు సందర్భంగా తెలుగుభాష దినోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా తెలుగుభాషా విశ్రాంత పండితులు సుస్వరం నాగరాజ ఆచార్యులు విచ్చేసి తెలుగుభాష గొప్పదనాన్ని పిల్లలకు వివరిస్తూ వారి అమూల్యమైన పద్యములతో పండగ వాతావరణం నెలకొల్పారు. అమరావతి పాఠశాలవిద్యార్థులు తెలుగు కవులు అయిన నన్నయ్య, శ్రీనాథుడు, శ్రీశ్రీ వంటి కవుల వేషాలు, తెలుగు తల్లి వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామక్రిష్ణ, ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**– యూటీఎఫ్ కార్యాలయంలో....** స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో గిడుగు రామ్మూర్తి జయంతి, తెలుగు భాషా దినోత్సవ వేడుకలను యూటీఎఫ్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల బసప్ప మాట్లాడుతూ గిడుగు వారు తెలుగుభాషకు గొడుగు లాంటివారని పేర్కొన్నారు. డివిజన్ అధ్యక్షులు డాక్టర్ సక్కిరి భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి డా.గొంగళ్ల నల్లారెడ్డి మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగుభాష దినోత్సవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆయన సేవలు మరువలేనివని, ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిన్న వెంకటేశ్వర్లు, కరేపాకుల రఘురామ్, సుబ్బన్న, గాదిలింగప్ప, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయ,కుల ధృవీకరణ పత్రాలు ఆధార్ లేదా ఓటీపీ ద్వారా తీసుకోవచ్చు

**పత్తికొండ,ఆగస్టు29,ప్రభాతవార్త:** విదా ్యర్థులు ఆదాయ,కుల ధృవీకరణ పత్రాలు గతంలో తీసుకున్నవారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరంలేదని తహసీల్దార్ విష్ణుప్రసాద్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాలునాయక్‌లు సోమవారం తెలిపారు.విద్యార్థులు ఆదాయ,కుల ధృవీకరణ పత్రాలు గతంలో ఆధార్ లింకు ద్వారా తీసుకుని ఉంటే తిరిగి వాటిని గ్రామ సచివాలయం,మీ సేవా కేంద్రాలలో సర్టిఫికెట్లలోని బార్ కోడ్ నంబర్ కొడితే తిరిగి పొందవచ్చని వారు తెలియజేశారు.వీటిని ఎన్నిసార్లయినా ఆధార్‌కార్డు ఓటీపీ ద్వారా ఆదాయ,కులధృవీకరణ పత్రాలను తిరిగి పొందవచ్చన్నారు.విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకూడదని ప్రభుత్వం ఈ సేవలను అందించిందన్నారు.ఇలాంటి అవకాశాన్ని ఆధార్ కార్డు ఓటీపీ ద్వారా ఉపయోగించుకోవచ్చన్నారు.ప్రతి విద్యార్థిని,విద్యార్థులకు,రైతులకు మీసేవా కేంద్రాలు,సచివాలయాల వారు అవగాహన కల్పించాలన్నారు.

## ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించిన మస్తాన్‌వలి

**పత్తికొండ,ఆగస్టు29,ప్రభాతవార్త:** పత్తికొండ మండల విద్యాధికారిగా మస్తాన్‌వలి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.పత్తికొండ ప్రభుత్వ హైస్కూల్‌లో హెచ్ఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మస్తాన్ వలిని ప్రభుత్వం ఇన్‌చార్జ్‌గా ఎంఈవోగా నియమిస్తూ ఉత్తర్వులు ఇవ్వడంతో ఆయన ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.అలాగే ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవరహించే పాఠశాలల పై శాఖపరమైన చర్యలు తీసుకుంటానన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు తన వంతు కృషి చేస్తానని,అలాగే పాఠశాలలో మధ్యాహ్న భోజనం ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు అందించేందుకు కృషి చేస్తానన్నారు.అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లు ఉండాలని,మౌలిక వసతులు ఏర్పాటుచేసుకోవాలని నిబంధనలకు విరుద్ధంగా ఉండే ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## వినాయచవితి పండుగను బంగపరచాడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర

**కోవెలకుంట్ల,అగస్టు 29,ప్రభాతవార్త :** హిందువులంతా మొదటి దేవుడగా బావించే వినాయకుడి పండుగను భగ్నము చేయడానికి రాష్ట్రం ప్రభుత్వం కుట్ర పన్ని అంక్షలు విదిస్తున్నదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజ్జిగాళ్ల లింగన్న అరోపించారు. సోమవారము స్థానిక తహాశీలుదారును కలిసి వినతి పత్రము అందించారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ వినాయ చవితి ఉత్సావాలు నిర్వీర్యం చేయడానికి రాష్ట్రంలో ఉన్న వైసిపి ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని అరోపించారు. స ్వతంత్రానికి పూర్వము అనగా 1925 సంవత్సరములో స్వాతంత్రసమరయోదుడు బాలగంగాదర్‌తిలక్ ఈఉత్సవాలను దేశ మంతా ప్రారంబించారని చెప్పారు అనాదిగా వస్తున్నటువంటి మరి హిందూ బందువుల అందరినీ సంఘటిత పరుస్తాయని చెప్పారు.అలాగే మన హిందూ సాంప్రదాయ ప్రకారము మన ఇంట్లో బయట ఏ కార్యక్రమము జరిగిన మొదటి పూజలు చేసేది వినాయకుడికే అలాంటా వినాయక చవితి ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం అంక్షుల విదించడము పద్దతికాదన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీయడానికి వైసిపి ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని అరోపించారు.ఎవరు అడ్డు వచ్చిన వినాతయ చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు.ఈయన నంద్యాల జిల్లా బిజెపి కార్యదర్శి చాందినీ ఉన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**గడివేముల ఆగస్ట్ 29 ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై చర్చలకు ఉద్దేశించిన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి విజయసింహారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులతో పాటు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ప్రగతి నివేదికలతో హాజరు కావాలని పేర్కొన్నారు.

**గ్రంధివేములలో గడప గడపకు మన ప్రభుత్వం :** గ్రంధివేములలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయసింహారెడ్డి తెలిపారు. శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల వివరాలు తెలుసుకోవటంతో పాటు సమస్యల్ని వింటారని వెల్లడించారు.

## తెలుగు భాషకు వన్నెతెచ్చి గిడుగు

**రేవనూరు (కోవెలకుంట్ల),ఆగస్టు 29,ప్రభాతవార్త :** దేశ బాషలందు తెలుగు లెస్సా అనే నానుడి ప్రకారము మన తెలుగు భాషకు గిడుగు రామమూర్తి వన్నెతెచ్చాడని రేవనూరు జిల్లాపరిషత్ పాఠశాల ప్రదానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి అన్నారు. తెలుగు భాషను దేశ బాషలతో సమానంగా చేయడానికి యత్నించిన గిడుగురామమూర్తి, అలాగే హాకీ మాత్రికుడు ద్యాన్‌చంద్‌ల జయంతులను సోమవారము రేవనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రదానోపాధ్యా యులు మాట్లాడు తూ ప్రజీన తెలుగు బాషకు వన్నె తెచ్చిన వ్యక్తి గిడుగు అన్నారు. అంతే కాకుండా హాకీ మాంత్రికుడుగా ద్యాన్‌చంద్ ఒలింపిక్స్‌లో వరుసగా మూడు సార్లు బంగారు పతకాలను సాదించిన వ్యక్తిని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాఉలు వెంకటేశ్వర్లు, చంద్రమోహన్, శ్రీదేవమ్మ, ప్రవీణ్, సతీష్ కుమారు, ఇంద్రారెడ్డి,రామిరెడ్డి,బాస్కరరెడ్డి,బసవప్రసాదు, నిర్మల, సరోజ, తదితరులుపాల్గొన్నారు.

## మండల విద్యాధికారిగా రామకృష్ణుడు

**గడివేముల ఆగస్ట్ 29 ప్రభాతవార్త :** మండల విద్యాధికారిగా జీ.రామకృష్ణుడు నియమితులయ్యారు. నంద్యాలలోని బాలికల ఉన్నత పాఠశాలలో గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న ఆయనకు విద్యాధికారిగా అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. మండల పరిధిలో విద్యా వ్యవస్థ పురోగతికై తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్‌సీ సిబ్బంది హిదాయతుల్లా, విజయ్, భవిత కేంద్రం సిబ్బంది పక్కీర్‌సాహెబ్, సీఆర్పీలు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖాధికారిగా భాద్యతలు స్వీకరించిన హనమంతరావు

**జూపాడుబంగ్లా , ఆగస్టు 29, ప్రభాతవార్త :** నందికొట్కూరు మండలంలోని కొణిదేల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రదానోపాధ్యాయులుగా పనిచేస్తున్న హనమంతరావును పదోన్నతిపై జూపాడుబంగ్లా మండల విద్యాశాఖాదికారిగా జిల్లా విద్యాశాఖాధికారి నియమించారు. ఆయన ఈ మేరకు సోమవారం ఎంఈఓగా భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల విద్యాభివ ృద్దికి క ృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా వివిద ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల రిసోర్సు భవన సిబ్బంది ఆయనను అభినందించారు.

## ఆంక్షలను తొలగించాలి- బిజెపి

**జూపాడుబంగ్లా , ఆగస్టు 29, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం వినాయక విగ్రహాల ఏర్పాటుపై విధించిన ఆంక్షలను తొలగించాలిని మండల బిజెపి అధ్యక్షుడు రమణ ఆధ్వర్యంలో స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వినాయక చవితి, నిమజ్జనం ఎప్పటిలాగే ఘనంగా జరుపుకోవడానికి పోలీసులు విదించిన ఆంక్షలను రద్దు చేయాలన్నారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర యువమోర్చ ప్రదాన కార్యదర్శి బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు తాము ఈ ఆందోళన నిర్వహించడం జరిగిందన్నారు.వినతి పత్రాన్ని తహాశీల్థార్ పుల్లయ్యకు అందజేశారు.భారతీయ జనతాపార్టీ యవమోర్చా మండల అధ్యక్షుడు రాంబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాగంటిపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం..



**- నాడు-నేడు ద్వారా పాఠశాలలు,వైద్యశాలలకు మహర్దశ**

**- పార్టీలకు,కులాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు-ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**

**బనగానపల్లెరూరల్, ఆగస్టు29, ప్రభాతవార్త:** మండలంలోని యాగంటిపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోమవారం నిర్వహించారు .ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు -నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలలు,ప్రభుత్వ వైద్యశాలలకు మహర్దశ కల్పిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కొనియాడారు.ఎమ్మెల్యే గ్రామానికి చేరుకోగానే వైఎస్సార్‌సీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి,ఆయన సతీమణి, యాగంటి పల్లె గ్రామ సర్పంచ్ బండి వరలక్ష్మిల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ప్రజలు,వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హారతులు పట్టి ఘనస్వాగతం పలికారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.1.33కోట్లతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు.అలాగే ఎస్సీ కాలనీలో టీటీడీ నిధులతో సమరసతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10లక్షలతో నూతనంగా నిర్మించనున్న రామాలయానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఇంటింటికి తిరిగి ప్రజలు ప్రభుత్వం ద్వారా పొందిన ప్రయోజనాలు,అవసరాలను తెలుసుకున్నారు.కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడుతూ జగనన్న మూడు సంవత్సరాల పాలనలో రెండేళ్లపాటు కరోనా మహమ్మారితో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని అయినప్పటికి 95శాతం మేరకు హామీలను నెరవేర్చినట్లు ఆయన తెలిపారు. పార్టీలకు, కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.సంక్షేమంతోపాటు అభివృద్ధికి కూడా పెద్దపీట వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతిపక్ష పార్టీల వారు ప్రభుత్వం గురించి అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారి మాటలను నమ్మవద్దని ఆయన తెలిపారు.ప్రజారంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి పై కుట్రలు పనుతున్నారని తెలిపారు.రానున్న ఎన్నికల్లో కూడా జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త దొనపాటి యాగంటిరెడ్డి,లాయర్ మాధవరెడ్డి,వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, వైస్సార్‌సీపీ మండల కన్వీనర్ గుండం నాగేశ్వరరెడ్డి, ఎంపిటిసి లక్ష్మిదేవి, చంద్రకళాధం `రెడ్డి, యామ చిన్న పుల్లారెడ్డి,ప్రసాదరెడ్డి, కృష్ణ మోహన్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, జగదీశ్వరరెడ్డి, వై.బ్రహ్మానందరెడ్డి,రామకృష్ణారెడ్డి,నాగేశ్వరరెడ్డి,భాస్కర్‌రెడ్డి,బత్తుల శంకర్‌రెడ్డి,బోయ వెంకటరమణ, కాశయ్య,నారా ఈశ్వరయ్య,మన్మథరెడ్డి, మద్ది, ఎంపిడివో శివరామయ్య,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికృష్ణ,తహసీల్దార్ కిశోర్‌కుమార్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ రమణ,సీఐ సుబ్బరాయుడు, ఎస్ఐ శంకర్‌నాయక్‌లతోపాటు మండల అధికారులు, సచివాలయ సిబ్బంది,వలంటీర్లు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి

**కర్నూలుక్రైం,ఆగస్టు29,ప్రభాతవార్త:** కర్నూలులో వినాయక విగ్రహాలు పెట్టేవారు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని నాల్గవ పట్టణ సీఐ శంకరయ్య తెలిపారు.నిబంధనలు,మున్సిపాలిటీ పర్మిషన్,పోలీసుల పర్మిషన్,ఫైర్ సర్టిఫికెట్ కలిగి ఉండి విగ్రహాలు పెట్టుకోవాలని ప్రజలకు సూచించారు.విగ్రహాల వద్ద భక్తిశ్రద్దలతో పూజలు జరుపుకోవాలని ప్రజలకు ఎటువంటి ఆటంకం కలిగించకుండా పూజలు జరుపుకోవాలని,ఆటంకాలు కలించినా విగ్రహ కమిటీ సభ్యుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ శంకరయ్య తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలు మద్యం సేవించి అల్లరిచేసినా,పేకాటలు ఆడి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారి పై చర్యలు తీసుకుంటామని సీఐ తెలియజేశారు.అలాగే వినాయక విగ్రహాల ఎదుట డీజేలు పెట్టరాదన్నారు.శాంతియుతంగా పూజలు జరుపుకోవాలని సూచించారు.

## ఘనంగా తెలుగు భాష దినోత్సవం...

**కల్లూరు,ఆగష్టు ,29,ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని బికాంప్ నందు గల ప్రభుత్వం పురుషుల డిగ్రీ కళాశాల నందు సోమవారం గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా కళాశాల ప్రిన్సిపల్ కళావతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా కర్నూలు జిల్లా కవి రకచయిత విమర్శకుడు జంధ్యాల రఘుబాబు హాజరయ్యారు.వారు మాట్లాడుతూ తెలుగు అజంధ్య భాషా అమృత బాష బావ వ్యక్తికరణకు అత్యంత అనువైన బాష మాతృభాషను బ్రతికించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం మన అదృష్టమని కొనియాడారు.ఆయనకు తెలుగు బాషానే కాక వివిధ భాషలతో పాండిత్యం పట్టు కలదని వ్యాఖ్యానించారు.ఆత్మీయ అతిథిగా విచ్చేసిన డాక్టర్ బీవి స్వరూప్ సిన్హారచించిన కలిత కావలి అమృత దార అనే పుస్తకాన్ని కళాశాల ప్రిన్సిపల్ కళావతి చేతుల మీదుగా అవిష్కరించారు.ఈ పుస్తకము పఠనం వలన మానసిక వికాసం కలుగుతుందని విద్యార్థులకు బోధించారు.ఈ కార్యక్రమంలో కళావతి వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ దాసరిరాము కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నంపెట్టె అన్నక్యాంటీన్‌పై దాడి తగదు

**కర్నూలు న్యూసిటి, ఆగష్టు 29, ప్రభాతవార్త:** పేదలకు అన్నంపెట్టే అన్నక్యాంటీన్లపై వైసీపీ దాడులు చేయడం తగదని, కుప్పం నియోజకవర్గంలో నారాచంద్రబాబునాయుడు పర్యటనలో పేదలకు ఉచితంగా భోజనం పెట్ట అన్నక్యాంటీన్లపై వైసీపీ జెండాలు పట్టుకొని అల్లరిమూకలు దాడులు చేయడం వారిని ప్రోత్సహిస్తున్న ప్యాక్షన్ నాయకులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకొని వారిని కట్టడిచేయాలని టిఎన్ఎస్ఎఫ్ అధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో బి ప్రవీణ్, టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు పార్లమెంట్ జనరల్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు గెలుపోటములకు సమానం

**నంద్యాల విద్య, ఆగష్టు 29, ప్రభాతవార్త:** జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని నంద్యాల వ్యాయామ ఉపాధ్యాసంఘం లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని నంద్యాల్లోని కెవిఎం పురరపాలక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సంస్థకార్యదర్శి శివకుమార్. జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి రవికుమార్, హెచ్ఎం అసదుల్లా అధ్యక్షతన ఈకార్యక్రమం జరిగింది. ఇందులో ఐఎంఎ రాష్ట్రప్రసిడెంట్ డా.రవికృష్ణ, లయన్స్‌క్లబ్ కార్యదర్శి కోశాధికారి కురా ప్రసాద్, రత్నలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ క్రీడాదినోత్సవాల వ్యవస్థాపకుడు చిత్రపటానికి ధ్యాంన్చంద్ చేసిన సేవలను కొనియాడుతూ గిడుగు రాంమూర్తి చిత్రపటంతో పాటు ధ్యాన్చంద్‌కు నివాళ్లు అర్పించారు. క్రీడల పోటీలు నిర్వహించడం అభినందించదగ్గ విషయమని పాఠశాలల్లోని అధ్యాపకులు, తల్లిదండ్రులు పిల్లల చదువుతో పాటు క్రీడలను కూడ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నప్పుడే శారీరకదారుఢ్యం, ఆత్మవిశ్వాసం ఇనుమడిస్తాయని తద్వారా చదువుల్లో కూడ రాణించడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. నిర్వహణలో క్రికెట్, కబ్బడ్డి, వాలిబాల్, అథ్లెటిక్ పోటీలు నిర్వహించారు. వివిధ వ్యాయామ ఉపాధ్యాయులు జిల్లా నాయకులు శంకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నూతన విద్యాశాఖాధికారిగా షెక్ కరిముల్లా

**బండిఆత్మకూరు, ఆగష్టు 29, ప్రభాతవార్త:** బండిఆత్మకూరు మండలం మండల విద్యాశాఖాధికారిగా షెక్ కరిముల్లా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం జారీచేసిన ఉత్తర్వుల్లో భాగంగా ఆత్మకూరు మండలం బైర్లూటి ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న షెక్ కరిముల్లా ప్రభుత్వ అదేశాల మేరకు అదనపు బాధ్యతలను స్వీకరించడం జరిగింది. గతంలో మహానంది మండల ఎంఇఓగా ఉన్న రామసుబ్బయ్య నుంచి కరిముల్లా బాధ్యతలను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యాప్రమాణాలు పెంచడానికి కృషిచేస్తానని ప్రభుత్వం చెప్పిన నియమనిబంధనల మేరకు ఉపాధ్యాయుల పనితీరు ఉండాలన్నారు. జగనన్నగోరుముద్ద, పాఠశాలల పరిశుభ్రత, మధ్యాహ్నభోజనపథకం మెను ప్రకారం ఉండేవిధంగా ప్రధానోపాధ్యాయులు చూడాలని అందరి సహకారంలో మండలంలో విద్యాప్రమాణాల పెంపుకు కృషిచేస్తామని పేర్కొన్నారు.

## జిల్లాలో అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ

**- సెప్టెంబర్ 8 లోపల అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తుచేసుకోవాలి**

**నంద్యాల విద్య, ఆగష్టు 29, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలోని 29 మండలాల అధీనంలో ఉన్న 8 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలు, మిని కార్యకర్తలు అయాల పోస్టులకు దరఖాస్తులు కోరబడుతున్నట్లు జిల్లా ఐసిడిఎస్ పిడి లీలావతి ఒప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ ఇచ్చిన అదేశాల మేరకు ఈపోస్టులను భర్తీచేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. 1-07-2022 నాటికి 21 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాలలోపు ఉన్న పెళ్ళి అదే గ్రామంలో నివసిస్తున్నవారు అర్హులు. అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు పదవ తరగతి పాస్ అయిఉండాలి. అంగన్‌వాడీ అయా పోస్టులకు 7వ తరగతి పాస్‌కావాలని తెలిపారు. నియామకంలో రూల్‌అఫ్ రిజర్వేషన్ పాటించడబడుతుందని ఖాళీల వివరాలు సిడిపిఓ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. పట్టణాల పరిధిలో అభ్యర్థులు అంగన్‌వాడీ కేంద్ర పరిధిలోనే ఉన్నవారు అర్హులు. అభ్యర్థులు వారి ఏరియాకు సంబంధించి సిడిపిఓ కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించి రసీదులు పొందాలి. విద్యా అర్హత, కులం, పుట్టినతేది, నివాస ధృవపత్రం, అధార్‌వంటి వాటిని జిరాక్స్ తో సెల్ఫ్ అటెస్టెడ్ కాపీలు జతపరిచాలన్నారు. ఖాళీలను ప్రస్తుతానికి 8 అంగన్‌వాడీ కార్యకర్తలు, 104 అంగన్‌వాడీ అయాలు, 1 మిని కార్యకర్త పోస్టులు ఖాళీలు ఉన్నాయి. ఈఖాళీలు మరిన్ని పెరిగే అవకాశాలున్నాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన వారు ధరఖాస్తులను ఈనెల 30 నుంచి సెప్టెంబర్ 8లోపల సంబంధిత సిడిపిఓ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు.

## ఘనంగా తెలుగుబాషా దినోత్సవం

**కర్నూలు విద్య, ఆగష్టు 29, ప్రభాతవార్త:** గిడుగు రామూర్తి జయంతి సందర్భంగా శ్రీశంకరాస్ డిగ్రీ కళాశాలలో తెలుగుబాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగుబాష అమ్మబాష అని మనం ఎంత ఎత్తుకు ఎదిగినా అమ్మబాషను మరువరాదని కళాశాల డైరెక్టర్ బి హరికిషన్ విద్యార్థులకు తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సంగీత విద్యాంసులు సురేష్ మాట్లాడుతూ తెలుగు కవులను, తెలుగు సాహిత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తెలుగుసాహిత్యంలో ఉన్నటువంటి గొప్ప తనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు మద్దయ్య మాట్లాడుతూ దేశబాషలందు తెలుగులెస్సా అన్న శ్రీకృష్ణ దేవరాయల గొప్పతనాన్ని తెలియజశారు. అనంతరం విద్యార్థుల నృత్యప్రదర్శనలు అందరిని అకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హరికిషన్, అకాడమిక్ అడ్వైజర్ వసంతకుమారి, తెలుగు అధ్యాపకులు మద్దయ్య, హిమబిందు, ఇంగ్లీషు అధ్యాపకులు సుమలత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## యన్.జి.ఓ.సంఘం నాయకులకు నోటీసులు ఇచ్చిన పోలీసులు

**నందికొట్కూరు,ఆగష్టు 29,ప్రభాతవార్త:** సి.పి.యస్.రద్దు ఇతర డిమాండ్ల సాధన కొరకు ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు 1వ తేదీ సి.యం. ఇంటి ముట్టడి కార్యక్రమానికి పిలుపు నివ్వడంతో విజయవాడకు వెళ్ళకూడదని ఎన్.జి.ఓ.సంఘం నాయకులకు సోమవారం నోటీసులు అందజేశారు. నోటీసులను అతిక్రమించి బిజయవాడకు వెళితే కేసులు నమోదు చేస్తామని మీ పూర్తి వివరాలు, ఎక్కడ ఉన్నది తెలిపేందుకు మీ ఫోన్లు అందుబాటులలో ఉండాలని పోలీసులు సూచించారు.

## లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో కవులకు సన్మానం

**- ఘనంగా తెలుగుబాష దినోత్సవం**

**నంద్యాల హాస్పటల్, ఆగష్టు 29, ప్రభాతవార్త:** జాతీయ తెలుగుదినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో వివిధ ప్రాంతాలకు చెందిన నలుగురు కవులకు ఘనంగా సన్మానించారు. లయన్స్‌క్లబ్ సహాకారంతో గౌరినాధ్ సౌజన్యంతో రాష్ట్ర ఐఎంఎ ప్రసిడెంట్ ఎలెక్ట్ డా.రవికృష్ణ, కార్యదర్శి కురా ప్రసాద్, కోశాధికారి రత్నతో పాటు ఎంఇఓ రామసుబ్బయ్య పాల్గొని ప్రసంగించారు. తెలుగుబాష గొప్పతనాన్ని గురించి వివరించారు. తెలుగులో కవితలు, పాటలు, పద్యాలు వినసొంపుగా ఉంటాయని అన్నిబాషల్లో కన్నా కమ్మనైన బాష తెలుగుబాష అంటూ పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల్లో తెలుగుబాషాభివృద్ధికి రాజకీయనాయకుల ఎంతగానో తోడ్పాడాలని వారు కోరారు. గిడుగు రాంమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. తెలుగుబాష దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అకర్షనీయమైన తెలుగు సాంప్రదాయ దుస్తుల్లో 130 మంది బాలలు తెలుగు వంటకాలు చేసి ప్రదర్శించారు. తెలుగుబాష ఔనత్యం వ్యవహారిక బాష ప్రయోజనాల గురించి వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు, ఉపన్యాసాలు, పద్యాలాపనలు అకట్టుకున్నాయి. ఈసందర్భంగా నలుగురు తెలుగు కవులు డా.నీలం వెంకటేశ్వర్లు, భవాని నీలావతమ్మ, రత్నలక్ష్మీ, కొప్పుల ప్రసాద్‌లను సన్మానించారు. కార్యక్రమంల లక్ష్మణ్‌కుమార్, మనోహార్‌రడ్డి, మోహన్, రమణయ్య, ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గిడుగు గ్రాంధి కానికి పిడుగు వ్యవహారిక భాషకు వెలుగు

**పగిడ్యాల, ఆగష్టు 29, ప్రభాతవార్త :** గిడుగు వెంకట రామమూర్తి పంతులు గ్రాంధిక భాషకు పిడుగనీ, వ్యవహారిక భాషకు వెలుగనీ పలువురు వక్తలు పునరుద్ఘాటించారు. పగిడ్యాల జెడ్పీపాఠశాలలలో సోమవారం గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం వైభవంగా జరిగింది. గిడుగు వేంకట రామమూర్తి పంతులు చిత్రపటానికి జెడ్పీటిసి పుల్యాల దివ్య, మండల ఉపాధ్యాక్షురాలు పల్లె అరుణమ్మ, సర్పంచ్ పెరుమాల శేషన్న పూలమాలువేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మధుసాధనరావు అధ్యక్షతన సభజరిగింది. ఈ సందరస్భంగా హెచ్ఎం మధుసూధనరావు గిడుగు వెంకటరామమూర్తి పంతులు తెలుగభాషకు చేసిన సేవను వివరించారు. తెలుగుపండిట్ సుబ్బారాయుడు తెలుగు పద్యాలు, గద్యం, పాటలు, గుర్రంజాషువా గిజిగాడు పద్యాలను అలపించి అందరినీ మంత్రముగ్ధులను చేశారు. జెడ్పీటిసి పుల్యాల దివ్య మాట్లాడుతూ తెలుగులోనే మాట్లాడుదాం, తెలుగులోనే మాట్లాడాలనీ, తెలుగులోనే చదువుకోవాలనీ, ఈనేపథ్యంలో ఇంతర భాషలను కూడ నేర్చుకోవాలన్నారు. మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ మాట్లాడుతూ కన్నతల్లి తెలుగుభాష ను మరువరాదన్నారు. మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి తెలుగుభాషతోపాటు ఇంగ్లీషుభాషకూడా నేర్చుకోవడం వల్ల జీవితంలో రాణించవచ్చన్నారు. తెలుగుమాట్లాడుదాం, తెలుగుధనం గురించి బాలికల ఉపన్యాసం, అదేవిధంగా " తెలుగుభాష తియ్యదనం, తెలుగుజాతి గొప్పదనం, తెలుసుకున్న వారికి తెలుగే ఒక మూలదనం " అనే పాటకు బాలికలు చేసిన నృత్యం అందరినీ అకట్టుకుంది. పాఠశాలకు అవరణంలో నాటేందుకు 300అకాలిప క్రీన్, రెడ్ మొక్కులను ఉచితంగా అందజేసిన బన్నారు రాజశేఖరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గోపాల్, పాలమ ్రి పాఠశాల హెచ్ఎం షంషీర్‌ఖాన్, చంద్రశేఖర్‌బాబు, రషీద్, పల్లె సత్యనారాయణరెడ్డి, ఎంఎం భాష, క్రీడా శ్రీ తోకల పీతాంబరెడ్డి, రాగన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- 6వ వార్డుమెంబర్ మైనా**

**ఆలూరు,ఆగష్టు 29,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దహోతూరు గ్రామంలోని గడప గడప కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి గుమ్మనూరు జయరాంకు 6వ వార్డులో సిసిరోడ్ల నిర్మాణం చేపట్టి మౌలిక సదుపాయాలు కల్పించాలని 6వ వార్డుమెంబర్ మైనా మంత్రి గుమ్మనూరు జయరాంకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మైనా మంత్రి జయరాంతో మాట్లాడుతూ పెద్దహోతూరు గ్రామంలోని 6వ వార్డులో వాల్మీకులు,దూదేకులు,ముస్లింలు,నాయీ బ్రాహ్మణులు దాదాపు 300జనాభా కలిగి ఉన్నారన్నారు. ఈ వీధుల్లో ఇప్పటివరకు సిసి రోడ్డు లేకపోవడంతో కాలనీవాసులకు చిన్నపాటి వర్షం వచ్చినా ఇంట్లో నుండి బయట వీధుల్లో నడవడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కావున కాలనీవాసులను దృష్టిలో ఉంచుకుని సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని మంత్రి జయరాంకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కుమార్,చంద్ర, చలువప్ప,దస్తగిరి తదితరులున్నారు.

## జాతీయస్థాయిలో హాకి క్రీడకు ఎంతో ప్రాధాన్యత

**నంద్యాల విద్య, ఆగష్టు 29, ప్రభాతవార్త:** జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగష్టు 29న హాకీ మాంత్రీకుడు ద్యాన్చంద్ పుట్టినరోజును పురస్కరించుకొని నంద్యాల పట్టణంలో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. డిఎస్ఎ అథారిటి చీఫ్ కోచ్ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలర్ సరస్వతీ, స్టేట్ కో ఆర్డీనేటర్ ఎపి రెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు ఆట పాటలతో పాటు చదువుల్లో కూడ రాణించాలంటే క్రీడలు ఎంతోముఖ్యమని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు అనందాన్ని కలుగచేస్తాయని వారు పేర్కొన్నారు. వివిధ పాఠశాలలకు చెందినవిద్యార్థులు పద్మావతీనగర్‌లోని మీని స్టేడియం నందు ధ్యాన్చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ర్యాలీ నిర్వహించారు. వివిధ క్రీడాంశాల్లో నిర్వహించిన క్రీడలకు బహుమతులు ప్రధానం చేశారు. జాతీయస్థాయిలో మెడల్స్ సాధించిన క్రీడాకారులకు శాలువలతో సన్మానించారు. చీఫ్‌కోచ్ రాజుకు పిఇటి అసోసియేషన్ తరుపున సన్మానకార్యక్రమం చేశారు. వివిధపోటీ కార్యక్రమాలోల పాల్గొన్న కార్యక్రమంలో జిల్లా పిఇటి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవికుమార్, దండే నాగరాజు, సురేష్‌నాయుడు, ఎస్టీఎఫ్ సెక్రటరీ రమణారెడ్డి, భరత్‌రెడ్డి, రాజేష్, వెంకట్, షెక్షావలి, పద్మారెడ్డితో పాటు కోచ్‌లు లక్ష్మణ్, వరప్రసాద్, సుదర్శన్‌కిశోర్, యూసుఫ్, సాయి పాల్గొన్నారు.

## చెరువులను కాల్వలను తలపిస్తున్న కర్నూలు రోడ్లు

**కర్నూలు మున్సిపాలిటి, ఆగష్టు 29, ప్రభాతవార్త:** కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 39,40 వార్డుల పరిధిలో గల మమత నగర్ లోతట్టు ప్రాంతంలో వర్షపునీరు మురికినీటితో గత 20 సంవత్సరాలుగా ప్రజలు పడుతున్న బాధలను పట్టించుకోండి అని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి టి రాముడు కమిషనర్‌ను కోరారు. సిపిఎం పార్టీ నగర ప్రతినిధి బృందం టి రాముడు, జెఎండి ఉస్మాన్, డి దేవన్న, వెంకట్, మగ్బూల్‌బాష దావీదు మొదలగు వారు మమతనగర్ లోతట్టు ప్రాంతాలలో డ్రైనేజి కాల్వలు లేక నిలిచి పోయిన మురికినీటిలో పర్యటన చేశారు. అలాగే డివైఎఫ్ఐ అధ్వర్యంలో కర్నూలు నగరంలోని కోడుమూరు రోడ్డు నందు హోండాషోరూం నుండి ఆనంద్ కాంప్లెక్స్ వరకు, లక్ష్మీనగర్ ప్రాంతాలలో చెరువులను, కాల్వలను తలపించేవిధంగా నీళ్ల చేరాయని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ బృందం పర్యటించి పేర్కొన్నారు. కమిషనర్ భార్గవ్‌తేజకు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి వెన్నుపోటుపోడిచిన మత ఉన్మాదీ గాడ్సే సవార్కర్‌పై ఉన్న ప్రేమ కర్నూలు ప్రజలపై లేదన్నారు. ప్రజానీకంపైన చెత్తపన్ను, మురికి కాల్వలపన్ను, ఇంటిపన్ను రకరకాల పన్నుల భారం వేయడం తప్పా ప్రజల సౌకర్యార్థం మురికికాల్వలను తీయడానికి మనుష్యులను పెట్టే ఓపిక, శ్రద్ద కర్నూలు మున్సిపల్ కమిషనర్‌కు లేదని ఆరోపించారు.

## ఎంఈవో పోస్టుల భర్తీ ఉమ్మడి సర్వీస్ రూల్స్‌కు విరుద్దం..

**కోసిగి, ఆగష్టు 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఈవో పోస్టుల భర్తీకి కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయునే నియమించడం సరికాదని ఇదీ ఉమ్మడీ సర్వీస్‌రూల్స్‌కు విరుద్దమని డెమెక్రెటివ్ టీచర్సు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గోట్ల చంద్రశేఖర్ అన్నారు.. సోమవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయ సంఘాల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా గోట్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ 1975 సంవత్సరంలో నాటి రాష్ట్రపలి ఉత్తర్వులను సవరిస్తూ 2017వ సంవత్సరంలో జీవో 72 ప్రకారం ఎంఈవో పోస్టులను జోనల్ పోస్టుగా గుర్తించడమైనదన్నారు..ఈ విషయానికి సంబందించి ప్రభుత్వ, జిల్లా పరిషత్తు ప్రధానోపాధ్యాయులకు సమానంగా గుర్తించి ఉమ్మడి జాబితాలలో పదోన్నతులు ఇవ్వాలన్నారు.. వీటికి సంబందించి సుప్రీం కోర్టులో విచారణ జరుగుతున్న సమయంలో ప్రభుత్వం ఏక పక్ష నిర్ణయం తీసుకుని కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే ఎంఈవో ఇంచార్జీలుగా నియమించడం సరికాదన్నారు.. వీటిని తక్షణమే రద్దుచేసి ఉమ్మడి జాబితాలలో పదోన్నతులు కల్పించాలన్నారు.. ఉమ్మడి సర్వీస్ రూల్స్ కోర్టులో ఉండగా తీర్పు పూర్తి స్థాయిలో రాకముందే తీసుకున్న ఈ నిర్ణయం కోర్టు ధిక్కారమేనన్నారు..విద్య పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే ఇలా దొడ్డిదారిలో కాకుండా న్యాయస్థానం తీర్ణయం మేరకే ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను పాటించాలని కోరారు.. ఈ సమావేశంలో పిఆర్‌టియు నాయకులు సుధాకర్, పుల్లారెడ్డి, యూటిఎఫ్ నాయకులు మల్లారి నాగరాజు, ఎస్‌టియు నాయకులు రామాంజులు, ఎర్రిస్వామి, ఏపిటిఎఫ్ నాయకులు గురుస్వామి, ప్రసన్నకుమార్‌లతో పాటు కేశవయ్య, అంతయ్య, వాసుదేవగౌడ్, నరసింహులు, నరసన్న, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## పత్తికొండలో పిజీ కాలేజీను ఏర్పాటు చేయాలి

**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్**

**పత్తికొండ,ఆగష్టు 29,ప్రభాతవార్త :** పత్తికొండ పట్టణంలో పిజీ కాలేజీని ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ డిమాండ్ చేశారు. 45వ జిల్లా ప్లీనరీ సమావేశాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బహిరంగ సభ జిల్లా ఉపాధ్యక్షులు హోసూరు మధు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్,ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి నరసింహ,ఎస్ఎఫ్ఐ జిల్లాప్రధాన కార్యదర్శి అబ్దుల్లా లు మాట్లాడుతూ పత్తికొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో వేలమంది విద్యార్థులు ఉన్నత చదువుకు దూరమవుతున్నారని కాబట్టి పత్తికొండలో పిజీ కాలేజీలు ఏర్పాటు చేయాలని వారన్నారు. అలాగే కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యావిధానం అమలు చేయడం ద్వార చాలామంది విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని కాబట్టి జాతీయ నూతన విద్యావిధానం రద్దు చేయాలని, బిజెపి పాలిత రాష్ట్రాలు కూడ ఎన్ఈపిని అమలు చేయలేదని కానీ మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం సిగ్గుచేటని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి సురేంద్ర,మండల కార్యదర్శి ఈరన్న,యూనివర్సిటీ నాయకులు మధు,ఆఫీస్ బేరర్స్ రంగప్ప,సాయి, ఉదయ్,నాయకులు రవి,మల్లీ,రామకృష్ణ,కడవల రవి,ఆదర్శ్,వినోద్,నరసింహ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలి..

**కోసిగి, ఆగష్టు 29, ప్రభాతవార్త :** విద్యార్థులు విద్యాతో పాటు క్రీడా స్పూర్తిని కలిగి ఉండాలని, అప్పుడే క్రీడాల్లో రాణిస్తారని పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తి అన్నారు..సోమవారం జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా నేషనల్ పోటీల్లో భాగంగా ఖోఖో విభాగంలో విజేత నిలిచిన నవీన్‌కుమార్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించింది..కాగా అంతకు ముందు హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను నిర్వహించి, విద్యార్థుల్లో క్రీడా స్పూర్తిని తెలియజేసారు. అంతేకాక తెలుగు భాషా దినోత్సవాన్ని కూడా విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. తెలుగా భాషోద్యమ స్పూర్తి గిడుగు రామమూర్తి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లలర్పించారు.. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలుగు భాషా మరుగు పడుతున్న నేటి సమాజంలో తల్లిలాంటి భాషను అభివృద్ది చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి పాఠశాలలో తెలుగును తప్పని సరి చేయాలన్నారు..

## ఘనంగా మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు

**పగిడ్యాల, ఆగష్టు 29, ప్రభాతవార్త :** పగిడ్యాల జెడ్పీపాఠశాలలో సోమవారం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి, జాతీయ క్రీడాదినోత్సవం వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధనరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి జెడ్పీటీసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ, సర్పంచ్ పెరుమాల శేషన్న, హెచ్ఎం మధుసూధనరావు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మధుసూధనరావు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ హాకీక్రీడలో మెరుపువేగంగా గోల్స్‌చేయగల ప్రతిభావంతుడు ధ్యాన్‌చంద్, క్రీడాచరిత్రలో సుస్థిరస్థానం సంపాధించుకొన్నారన్నారు. మైదానంలో పాదరసంలా కదిలిపోతూ బంతిని పూర్తిగా తననియంత్రణలో ఉంచుకొని గోల్స్‌సాధించడంలో అయనకు అయనేసాటి అన్నారు. 1928.1932 అమెరికా, 1936 బెర్లిన్‌లో జరిగిన ఒలంఫిక్స్‌లో భారత్‌కు బంగారు పతకాలు సాధించారన్నారు. ప్రపంచనియంత హిట్లర్‌చేత ప్రసంశలు పొందిన హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ ప్రతిభను కొనియాడారు. అనంతరం క్రీడాకారులకు మెమెంటోలు, మెడల్స్‌అందజేసిన దాతలు ఎంఎంభాష, రామయ్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బన్నారు రాజశేఖరెడ్డి, పల్లె సత్యనారాయణరెడ్డి, ఎంపిటిసి పగడం గోపాల్, తెలుగు ఉపాధ్యాయులు సుబ్బరాయుడు, రషీద్, షంషీర్‌ఖాన్, చంద్రశేఖర్‌బాబు, విజ్ఞేఅసోషియేషన్ సహాయక కార్యదర్శి వెంకటేశ్వర్లు, జాతీయ కబడీ క్రీడాకారుడు రాగన్న, తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నివారణకు మట్టి వినాయకులను పూజించండి

**నందికొట్కూరు,ఆగష్టు 29,ప్రభాతవార్త:** కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు మట్టి వినాయకుల విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పూజించాలని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం వినాయక చవితి పండుగను పురష్కారించి పట్టణంలోని విష్ణు ప్రియ టెక్స్‌టైల్స్ సురేష్‌గుప్తా ఆధ్వర్యంలో ఉచితంగా ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాలను చైర్మన్ పంపిణి చేశారు. ప్రభుత్వం కాలుష్య నివారణకు అందరు సహకరించాలని అందులో భాగంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లాలుప్రసాద్, నాయబ్,శ్రీనంది కళాశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్, జవ్వాజి సుంకన్నగౌడ్ సేవా సమితి అధ్యక్షలు శ్రీకాంత్‌గౌడ్, వైకాపా నాయకులు ప్రాతకోట రమేష్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రీడా,మాతృభాష దినోత్సవ వేడుకలు

**తుగ్గలి,ఆగష్టు 29,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్లు ఆర్ఎస్,జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెండేకల్లు ఆర్ఎస్ హెచ్ఎం మైకేల్‌బాబు,జొన్నగిరి హెచ్ఎం సునీల్ రాజ్‌ల ఆధ్వర్యంలో క్రీడా,మాతృభాష దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు పెండేకల్లు ఆర్ఎస్, జొన్నగిరి విద్యాకమిటీ చైర్మన్లు నాగరాజు,గుంతరఘులతో పాటు రామ్‌కొండ సర్పంచ్ గౌరవ సలహాదారుడు సుధాకర్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై ధ్యాన్‌చంద్,గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు ఉపాధ్యాయులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. క్రీడల్లో రాణించిన వారికి ఉద్యోగాల్లో కూడ ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందని విద్యార్థులకు తెలిపారు. ధ్యానచంద్ హాకీ క్రీడాకారుడిగా మన దేశం పేరును నలు దిశల వ్యాపింపచేశారని అందుకే ఆయన జయంతి రోజు ఆగష్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. తెలుగు భాష అమ్మలాంటిదన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. అలాగే పెండేకల్ ఆర్ఎస్ పాఠశాలలో క్రీడలకు అవసరమైన క్రీడా పరికరాలను రామకొండ సుధాకర్‌రెడ్డి అందచేయడం జరిగిందని ఫిజికల్ డైరెక్టర్ పాండురంగరాజు తెలిపారు. పెండేకల్లు ఆర్ఎస్, జొన్నగిరి ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన హత్తిబెళగల్ విద్యార్థులు

**ఆలూరు,ఆగష్టు 29,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హత్తిబెళగల్ గ్రామంలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు చినబాబు తెలిపారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన కర్నూలు ఇండోర్ స్టేడియంలో సెపక్ తక్ర ఎంపిక పోటీలు జరిగాయి. అందులో హత్తిబెళగల్ జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలోని ముగ్గురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కె మానస 8వ తరగతి,చాందిని 8వ తరగతి,బాలుర విభాగంలో హెచ్ రియాజ్ 8వ తరగతి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు బి సుధాకర్, ఉపాధ్యాయులు అబ్దుల్ సలాం,ఉషారాణి,ఆశా,సోమేశ్వరి,గౌతమిలు విద్యార్థులను అభినందించారు.

## రాహుల్‌గాంధీ పాదయాత్రో ప్రజలు భాగస్వాములవ్వాలి

**ఆదోని రూరల్,ఆగష్టు 29,ప్రభాతవార్త :** దేశప్రజల కష్టాలు తెలుసుకుని రాహుల్‌గాంధీ చేపడుతున్న పాదయాత్రలో ప్రజలందరు భాగస్వాములవ్వాలని జిల్లా కాంగ్రెస్‌పార్టీ వైస్‌ప్రెసిడెండ్ దేవిశెట్టి ప్రకాష్,కర్నూలు జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండి నూర్‌లు అన్నారు. సోమవారం స్థానిక ఐఎన్‌టియుసి కార్యాలయంలో వారు మాట్లాడుతూ దేశ ప్రజల కష్టాలను తెలుసుకుని ప్రజలకు అండగా ఉంటానని భరోసా ఇవ్వడానికి రాహుల్‌గాంధీ పాదయాత్ర చేపడుతున్నారని తెలిపారు. అందులో భాగంగా ఆదోని పట్టణం మీదుగా రాహుల్‌గాంధీ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ పాదయాత్రలో ఆదోని పట్టణ ప్రజలందరు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా వైస్ ప్రెసిడెంట్‌జైరాం,ఆదోని యూత్ కాంగ్రెస్ నాయకులు తాయన్న,మద్దిలేటి,ఐఎన్‌టియుసి ఆదోని ప్రెసిడెంట్ లక్ష్మన్న, రామకృష్ణ, యువజన నాయకులు కలందర్‌భాష,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ చేయూత పథకం అందేలా చూడాలి

**హొళగుంద,ఆగష్టు 29,ప్రభాతవార్త:** బేడబుడగ జంగం కుల మహిళలకు వైఎస్సార్ చేయూత పథకం అందేలా చూడాలని హొళగుంద బేడబుడగ జంగం నాయకులు గాది,జంబన్న,మారెప్ప, లక్ష్మన్న, చిన్ననరసింహులు,ఈరన్న,ఈశ్వర్‌లు కోరారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ దీపకు వారు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి నవరత్నాలు అనే పథకాల్లో వైఎస్సార్ చేయూత అనే పథకం ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీ మహిళలకు 45సం॥ల పైబడి60సం॥ల లోపు వయసు కలిగిన మహిళలకు రూ.18,750లు ఆర్థిక సహాయం అందచేస్తున్నారన్నారు. బేడ(బుడగజంగం) కుల మహిళలు ఈ యొక్క పథకానికి అర్హత కలిగి ఉన్నారన్నారు. గత ఏడాది కూడ బేడ(బుడగజంగం) కుల మహిళలకు వైఎస్సార్ చేయూత పథకం 'స్వీయ నిర్ధారణపత్రం' ద్వార అప్లై చేసుకుని అర్హత పొందారన్నారు. అదేవిధంగా ఏ ఏడాది కూడ కొత్తగా అప్లై చేయడానికి సచివాలయంలో ఎన్‌బిఎం,జిఎస్‌డబ్ల్యుఎస్ లాగిన్ ద్వార అప్లై చేయడానికి వెళితే క్యాస్ట్ సర్టిఫికేట్ నంబరు అడుగుతుందన్నారు. సచివాలయంలో బేడ(బుడగజంగం) కుల మహిళలకు కొత్తగా అప్లై చేయడానికి రావడం లేదని అంటున్నారన్నారు. కావున ఎన్‌బిఎం,జిఎస్‌డబ్ల్యుఎస్ లాగిన్ ద్వార స్వీయ నిర్ధారణ పత్రం ద్వార అప్లై చేయడానికి ఆప్షన్ ఇవ్వవలసిందిగా కోరారు. ఏపిలో బేడబుడగ జంగం కులస్తులు ఉన్నారని జెసి శర్మ వన్‌మ్యాన్ కమీషన్ రెండు దఫాల నివేదికను ఎస్‌సి కమీషన్ నుండి త్వరగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపుతామని సిఎం జగన్ ఆదోనిలోని జగనన్న విద్యాకానుక బహిరంగ సభలో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. సిఎం బేడబుడగ జంగ మహిళలకు వైఎస్సార్ చేయూత పథకం అందేలా చేయాలని అదేవిధంగా మాటిచ్చిన ప్రకారం జెసి శర్మ నివేదికను ఎస్‌సి కమీషన్ నుండి త్వరగా పంపాలని వారు కోరారు.

## సిఐఎస్ఎఫ్ జవాన్ అకస్మిక మృతి

**మద్దికెర,ఆగష్టు 29,ప్రభాతవార్త :** మండల పరిధిలోని యడవలి గ్రామానికి చెందిన సిఐఎస్ఎఫ్ జవాన్ రంగస్వామి(46) సోమవారం అనారోగ్యంతో అకస్మికంగా మృతిచెందారు. యడవలి గ్రామానికి చెందిన లింగన్న,రంగమ్మల దంపతుల ఏకైక కుమారుడు రంగస్వామి. 1991-92లో పదవ తరగతి పూర్తి చేసుకుని ఆపై ఉన్నత చదువులు చదివి సిఐఎస్ఎఫ్ ఉద్యోగంలో చేరాడు. అంచెలంచెలుగా పదోన్నతులు పొందుతూ ప్రస్తుతం ఢిల్లీ మెట్రో రైల్వేలో విధులు నిర్వహిస్తున్నాడు. అయితే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని విధులకు సెలవులు పెట్టి కుటుంబంతో గడిపేందుకు ఢిల్లీ నుండి రైలులో హైదరాబాద్‌కు ప్రయాణమయ్యాడు. మార్గమద్యలో అనారోగ్యానికి గురికావడంతో హైదరాబాద్ బంజారు హిల్స్ లోని ఓప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ సోమవారం వేకువజామున కోలుకోలేక మృతిచెందాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు బోరున విలపించారు. రంగస్వామి పార్థివ దేహాన్ని స్వగ్రామమైన యడవలికి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న 1991-92బ్యాచ్ స్నేహితులు,స్నేహితురాళ్లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు మృతదేహానికి పూలమాలలు వేసి కన్నీటి పర్యాంతమయ్యారు. మృతుడు రంగస్వామికి భార్య అనసూయ,కుమారుడు,కుమార్తె ఉన్నారు. విధుల పట్ల ఎంతో అంకితభావంతో ఉన్నా సెలవులపై స్వగ్రామానికి వచ్చినప్పుడు ప్రతిఒక్కరిని ఆప్యాయతంగా పలకరించేవాడని గ్రామస్తులు చెప్పుకొచ్చారు. మంగళవారం ఉదయం జవాన్ మృతదేహానికి అంత్యక్రియలు ఉంటాయని తెలిపారు.

# అక్రమ రవాణా పై మరియు మత్తు మాదకద్రవ్యాల పై ఉక్కుపాదం మోపండి -స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో

**కర్నూలుక్రైం, ఆగస్టు29, ప్రభాతవార్త:** జిల్లాలో నాటుసారా, అక్రమ మద్యం, మత్తు మాదకద్రవ్యాల విక్రయం సరఫరాల పై ఉక్కుపాదం మోపాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో డైరెక్టర్ ఆవుల రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కర్నూలు జిల్లాకు వచ్చిన ఆయన రేంజ్ డీఐజీ సెంథిల్‌కుమార్, జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్‌లను కలిసి జిల్లా పోలీస్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నాలుగు జిల్లాల్లోని ఎస్పీలు, సెబ్ జేడీలు, ఎస్ఈబీ మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో డైరెక్టర్ డీఐజీ ఆవుల రమేష్ రెడ్డి మాట్లాడారు. నాటుసారా తయారీ, అమ్మకం, అక్రమ మద్యం, పక్క రాష్ట్రాలైన కర్నాటక, తెలంగాణల నుంచి అక్రమంగా రవాణా, గంజాయి సరఫరా, విక్రయాలు తదితర నిషేధిత పొగాకు, ఉత్పత్తుల రవాణా, అమ్మకాలు తదితర వాటి నియంత్రణకు ఎస్ఈబీ పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పక్క రాష్ట్రాల నుంచి ఏయే షాపుల నుంచి అక్రమ మద్యం వస్తుందో తెలుసుకుని వారి పై కూడా కేసులు నమోదు చేయాలన్నారు. పలుమార్లు అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్‌లు నమోదు చేయాలన్నారు. అక్రమ మద్యం సరఫరా చేసేవారితోపాటు అమ్మే షాపుల పై కూడా ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. నాటుసారా జీవనోపాధిగా ఉండే వారి పై నిఘా ఉంచి వారికి వేరే ఆర్థిక మార్గాలు, ప్రత్యామ్నాయ మార్గాలను చూపించాలన్నారు. పలు కేసుల్లో సీజ్‌చేసిన వాహనాలను త్వరగా డిస్పాచ్ చేయాలన్నారు. ప్రతి స్టేషన్‌లో ఉన్న యుఐ కేసులను తగ్గించాలన్నారు. ఎస్ఈబీ పోలీసులు సమిష్టిగా పనిచేస్తేనే ఫలితం ఉంటుందని కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కర్నూలు రేంజ్ డీఐజీ సెంథిల్‌కుమార్ మాట్లాడుతూ సారా తయారీ, విక్రయాలు, గంజాయి సరఫరాకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి విరివిగా దాడులు నిర్వహించాలని, అరెస్ట్‌ల విషయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని, టెక్నాలజీని ఎక్కువగా వాడాలన్నారు. జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ మాట్లాడుతూ జిల్లాలో నాటుసారా, అక్రమ మద్యం నియంత్రణలో ఉందన్నారు. స్పెషల్ పార్టీ పోలీసులతో దాడులు నిర్వహిస్తున్నమన్నారు. చెక్‌పోస్టులు కూడా ఏర్పాటుచేసి పటిష్ట నిఘా ఉంచామన్నారు. సారా, ఇతర అక్రమ రవాణాలు అరికట్టేందుకు కృషి చేస్తున్నమన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయా జిల్లాల నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి, కడప జిల్లా ఎస్పీ అన్బురాజన్, అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి.ప్రసాద్, ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్ సెబ్ కర్నూలు తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న క్షేత్రంలో ఉదయాస్తమాన సేవకు శ్రీకారం

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు29, ప్రభాతవార్త :** శ్రీశైలం మల్లన్న క్షేత్రంలో ఉదయాస్తమాన సేవకు కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న సోమవారంనాడు శ్రీకారం చుట్టారు. ఈక్రమంలోనే దేవస్థానం పరిపాలన భవన సమావేశ మందిరంలో బటన్‌నొక్కి ప్రారంబించారు. ముందుగా ఆలయ అర్చకులు వేద మంత్రాలను పఠించిన అనంతరం ప్రారంబించారు. తదుపరి ఉదయాస్తమానసేవ, ప్రదోశకాల సేవకు సంబదించిన కరపత్రాలను అవిస్కరించారు. తదుపరి ఈఓ ఎస్.లవన్న మిడియాతో మాట్లడుతూ ఒక నూతన ఆధ్యాయం మన క్షేత్రంలో ప్రారంబమైందని గత 6 నెలల నుండి ఎంతో కృషి చేసి ఏపి దేవదాయశాఖ మంత్రివర్యులు కోట్టు సత్యనారయణ, ప్రిన్సిపల్ సెక్రటరి అనిల్ కుమార్ సింగల్, కమీషనర్ హరిజవహర్‌లాల్ ఉన్నతాదికారుల సహకారంతో, అనుమతితో చైర్మన్, ట్రస్ట్‌బోర్డు సభ్యులు అనుమతి, రెజల్యేషన్ తీసుకోని ఈరోజు వైధిక కమిటి, ఏఈఓలు, ప్రజాసంబదాల అదికారి, శ్రీశైలంప్రభ సంపాదకులు మరియు సిబ్బంది అందరి కష్టార్జితంగా ఈరోజు ఉదయాస్తమాన సేవ, మరియు ప్రదోశకాల సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. సెప్టేంబర్ 5 వ తేది నుండి ఈ సేవలు అందుబాటులో ఉడడం జరుగుతుందని వ్యాక్యనించారు. ఈక్రమంలోనే ఉదయాస్తమాన సేవ రుసుము రూ.1,01,116/-లు మరియు ప్రదోషకాల సేవ రుసుము రూ.25,116/-లు చెల్లించవలసి ఉంటుందని పేర్కన్నారు. అదే విధంగా అన్‌లైన్‌లో ఈ రోజు నుండే టికేట్లును ఉంచడం జరిగిందని అన్నారు. కేవలం ఈ టికేట్లు అన్‌లైన్‌లో మాత్రమే అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో ఇప్పటి వరకు పంచామృతాబిషేకం చేసుకునే మహద్బాగ్యాం చాల తక్కువగా ఉండేది అ బాగ్యంను ఉదయాస్తమాన సేవ, ప్రదోశకాల సేవ కర్తలకు ఒకోక్క కుటుంబం స్వామివారి గర్బాలయం వద్ద కూర్చోని చేసుకునే భాగ్యం లబిస్తుందని చేప్పారు. తెల్లవారి వేకువాజాము 3.15 నిమిషముల సుప్రబాతసేవ నుండి రాత్రి సమయంలో 11 గంటల వరకు జరిగే ఎకాంత సేవ వరకు ఉన్నా ఆరోజు అందుబాటులో ఉన్నా సేవలని న్న ఉంటాయని తెలిపారు. కాగా భక్తులందరు ఈ అవకాశంను సద్వినియేగం చేసుకోవాలని తెలిపారు.



# తెలుగు భాషా పితామహుడు.. గిడుగు రాంమూర్తి

**నందికొట్కూరు, ఆగష్టు 29, ప్రభాతవార్త:** తెలుగుబాషకు వన్నె తెచ్చిన పితామహుడు గిడుగు రాంమూర్తి అని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. సోమవారం తెలుగు భాష దినోత్సవం మరియు గిడుగు రాంమూర్తి జయంతి సంధర్భంగా ఆయనకు ఎమ్మెల్యే ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు తెలుగు వచనాన్ని ప్రజల వాడుక బాషలోకి తీసుకు వచ్చి తెలుగు తనాన్ని చాటి చెబుతు నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్ని తెలియజెప్పిన మహానీయుడని, నేటి తరం వారు కూడా ఆయనను ఆదర్శంగా తీసుకొని దేశ బాషలందు తెలుగు లెస్స అని చాటిచెప్పాలని, అది ఎందరికో స్పూర్థిదాయకం కావాలని ఆయన తెలిపారు.



# రాష్ట్రంలో తుగ్లక్ పాలన కొనసాగుతుంది..

**– ప్రాజాధనాన్ని వృధా చేస్తున్న సీఎం**

**గోనెగండ్ల ఆగస్టు 29 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పిచ్చి తుగ్లక్ పాలన కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్యే టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలోని ఉన్నత పాఠశాలను, ప్రాథమిక పాఠశాలను ఆయన పరిశీలించారు. విలీనం జరగడంతో గ్రామంలోని పాఠశాలను వదలి దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉన్నత పాఠశాలకు వెళ్లి 3,4,5 తరగతుల విద్యార్థులు చదువు కోవడం వల్ల విద్యార్థులు పడుతున్న బాధలను తెలుసుకునేందుకు పాఠశాలలను సందర్శించారు. సమస్యలను 3,4,5 తరగతులు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పాఠశాలకు రావడానికి మాకు ఇబ్బందిగా ఉందని మా ఇల్లు పాఠశాలకు దూరంగా ఉందని తమ ఇబ్బందులు బీవీ కి చిన్నారులు తెలిపారు. ఈ సందర్భంగా బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ నేడు పిచ్చి తుగ్లక్ ఏవిధమైన పిచ్చిపనులు చేశాడో నాడు మనం చూడలేదు కాని నేడు మన రాష్ట్రం సీఎం చేసే ఆనాటి పిచ్చి తుగ్లక్‌ను పోలిన పనులు చేస్తున్నాడని ఆయన విమర్శించారు. నాడు నేడు పనుల కింద నిధులు విడుదల చేసి పాఠశాలలో మర్మత్తుపనులు చేయించి చివరు పాఠశాలను ఖాళీ చేయించడం ఏమీటని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో విద్యారంగాన్ని పటిష్టం చేస్తామని హామీలు ఇచ్చి కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అంటు ప్రకటనలు చేసి నేడు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. కే ంద్ర ప్రభుత్వం ఆశచూపే అప్పులకు ఆశపడి విద్యార్థుల భవిష్యత్తును ఎలా తాకట్టు పెట్టారని ఎక్కడ జరగని నూతన విద్యావిధానాన్ని కేవలం మన రాష్ట్రం అమలు జరపగం దారుణం అన్నారు. చిన్న పిల్లలు గ్రామానికి దూరంగా ఉన్న పాఠశాలలకు ఎలా వెళ్లగలరని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ నజీర్‌సాహెబ్, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యనాయుడు, నూరఅహ్మద్, బేతాళ బడేసాబ్, టీడీపీ గోనెగండ్ల టౌన్ అధ్యక్షులు రామేష్‌నాయుడు, మిన్నాల్లా, హెచ్ కైరవాడి మాజీ ఎంపిటిసి రాజేష్, అబుబక్కర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రామేష్‌నాయుడు, నాగరాజు, జయరామ్ గౌడ్, పెద్దయ్య, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



**పార్టీ అండగా ఉంటుంది:** టీడీపీ కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. కులుమాల గ్రామంలో సీనియర్ టీడీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ రామిరెడ్డి భార్య సోమేశ్వరమ్మ మృతి చెందడంతో ఆ గ్రామాన్ని చేరుకొని రామిరెడ్డి కుటుంబాన్ని బీవీ పరామర్శించారు. కుటుంబసభ్యులకు ప్రగాడా సానుభూతి తెలిపారు.

# తెలుగు గంగ జలాశయం వద్ద.. నిమజ్జనం కోసం పరిశీలన



**వెలుగోడు, ఆగష్టు 29, ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగు అనంతరం జరిగే నిమజ్జన కార్యక్రమం ఏర్పాట్లను ఆత్మకూరు సి.ఐ.సుబ్రమణ్యం, ఎస్సై జగన్మోహన్, సర్పంచ్ వేల్పుల జైపాల్, యం.పి.పి.లాలంరమేష్ పరిశీలించారు. తెలుగు గంగ జలాశయం అంతర్బాగమైన షుగర్ కేన్ వద్ద నిర్వహించేందుకు తలపెట్టిన గణేష్ నిమజ్జనం ప్రాంతంలో లైటింగ్, బారికేడ్లు, గజ ఈతగాళ్ళు, వీటి అన్నింటిపై తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు పరిశీలించినట్లుగా వారు తెలిపారు.

# రైతు ఆత్మహత్య..

**ఆదోని రూరల్, ఆగష్టు 29, ప్రభాతవార్త :**



అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధి లోని కపటి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. కపటి గ్రామానికి చెందిన ఈడిగ వీరేష్(54)అనే రైతు వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగించేవాడు. అయితే గత రెండు, మూడు సంవత్సరాలుగా వర్షాలు సకాలంలో రాక రైతు పెట్టిన పెట్టుబడులకు కూడ దిగుబడులు రాకపోవడంతో అప్పులపాలయ్యాడు. తీసుకున్న అప్పులను తీర్చలేక ఏమీ తోచక రైతు ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి ఇద్దరు సంతానం రైతు ఆదివారం తమ పొలంలో పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి వైద్యులు రెఫర్ చేయగా కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# భక్తి శ్రద్దలతో.. వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి

**ఎమ్మిగనూరు రూరల్ ఆగష్టు 29 ప్రభాతవార్త:** వినాయక ఉత స్వాలును భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకోవాలని ఆదోని డిఎస్పీ వినోద్‌కుమార్ అన్నారు, సోమవారం స్థానిక కుర్ణి కళ్యాణమండపము నందు వినాయక ఉత్సవ కమిటి సభ్యులతో సమావేశాని నిర్వహించారు, ఈకార్యక్రమానికి ముఖ్యతిదిగా డిఎస్పీ పాల్గోని సమావేశని ఉద్యేశించి మాట్లాడుతూ ప్రతి వినాయక మండలి సభ్యులు వారి వారి మండలపాలను వినాయక మండలి వారి దగ్గర రిజిష్ట్రరేషన్ చేసుకోని నిర్వహించకోవాలిని కోరారు, ఈకార్యక్రమంలో సిఐ మధుసుదన్‌రావు, ఎస్ఐ మస్తాన్‌వలి, వినాయక మండలి సభ్యులు శివకుమార్, నాగేష్పప్ప, నరసింహులు, గిరి తదితరులు పాల్గోన్నారు,



# ప్రజలకు భరోసా ఇవ్వడానికే.. రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర..

**కల్లూరు, ఆగష్టు, 28, ప్రభాతవార్తం :** దేశ ప్రజల కష్టాలు తెలుసుకొని ప్రజలకు అండగా ఉంటానని భరోసా ఇవ్వడానికే రాహుల్ గాంధీ పాదయాత్ర చేపడుతున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యం సుధాకర్ బాబు ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గాంధీ కుటుంబ వారసుడు దేశం కోసం ప్రాణాలర్పించిన మాజీ ప్రధానమంత్రులు ఇందిరా గాంధీ మనవడు స్వర్గీయ రాజీవ్ గాంధీ కుమారుడు రాహుల్ గాంధీ భారతదేశ ఐక్యత కొరకు భారత్ జోడో పాదయాత్రను సెప్టెంబర్ నెల 7వ తేది నుండి కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పన్నెండు రాష్ట్రాలు రెండు కేంద్రపాలిత ప్రాంతాలు మూడు వేల ఆరు వందల కిలోమీటర్లు నూటా నలభై ఎనిమిది రోజులు జరుప తలపెట్టిన పాదయాత్ర నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ విపరీతంగా పెరిగిన నిత్యావసర వస్తువులు ధరలు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో నాలుగువందల రూపాయలు ఉన్న వంట గ్యాస్ ధర ఇప్పుడు బీజేపి ప్రభుత్వంలో అమాంతం పదకొండు వందల యాభై రూపాయలు పెరిగి సామాన్య మానవుని నడ్డి విరుస్తున్న ఈ బిజేపి ప్రభుత్వానికి అలాగే పన్నుల భారంతో చివరకు చెత్తపై పన్నులు వేసి తుగ్లక్ పాలనను తల పిస్తున్న వైసిపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాహుల్ గాంధీ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అక్టోబర్ 15వ కర్నాటక సరిహద్దు గ్రామమైన మోకా గ్రామం వద్ద ఆంధ్ర ప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో ప్రవేశించి ఆలూరు కురవళ్లి గ్రామం మీదుగా ఆదోని నియోజకవర్గం హాలేబీడు గ్రామం వరకు జరుగును అలాగే 18వ తేది అక్కడి నుండి ధనపురం ఆదోని పట్టణం రాయలసీమ మీల్స్ రాయనగర్ శిరిగుప్ప రోడ్డు నందు రాత్రి బస 19వ తేది అక్కడి నుండి కుప్పగల్ మంత్రాలయం నియోజకవర్గం మార్కెట్ యార్డ్ నందు రాత్రి బస రాష్ట్రంలోనికి రాహుల్ గాంధీ పాదయాత్ర కొనసాగుతుంది. డిసిసి ఉపాధ్యక్షుడు దేవి శెట్టి ప్రకాష్ పిసిసి అధికార ప్రతినిధి ఏ కరుణాకర్ బాబు ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ గుప్త యం సుంకన్న గోవిందు మొదలగు వారు పాల్గొన్నారు.

# చట్టవ్యతిరేక కార్యక్రమాలు ఉపేక్షించం

**– డిఎస్పీ శ్రీనివాసులు**



**తుగ్గలి, ఆగస్టు 29, ప్రభాతవార్త :** గ్రామాల్లో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిని ఉపేక్షించబోమని పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసులు హెచ్చరించారు. సోమవారం తుగ్గలి పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసులు విలేకర్లతో మాట్లాడుతూ గ్రామాల్లో నాటుసారా, అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణా తదితర అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పెండేకల్ ఆర్ఎస్‌లతో పాటు పలు గ్రామాల్లో మద్యం విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయని తమ దృష్టికి రావడం జరిగిందన్నారు. ఇలాంటి వాటిని ఏమాత్రం ఉపేక్షించబోమని, పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే సిపిఎస్ రద్దుకై చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లొదంటూ ఆయన ఉద్యోగ సంఘాల నేతలకు తాఖీదులను అందచేయడం జరిగిందని తెలిపారు. నిబంధనలు అతిక్రమించి విజయవాడకు వెళితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈయనతో పాటు తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున వున్నారు.

# వ్యవసాయ మోటార్లు ఛోరీ

**మిడుతూరు, ఆగష్టు 29, ప్రభాతవార్త:** మండలంలోని జలకనూరు గ్రామ శివారుల్లో నాలుగు వ్యవసాయ మోటార్లు ఛోరీకి గురియ్యాయి. గ్రామానికి అతి సమీపంలో వడ్డె శ్రీనువాసులు, కుర్వ సంజన్న, నడిపి ఎల్లసుబ్బడు, పూల లక్ష్మన్నలకు చెందిన పొలాలు ఉన్నాయి. కాగా ఆదివారం సాయంత్రం వరకు మోటార్లు నడిచాయి. రాత్రి దాదాపు 1 గంట సమయంలో వర్షం పడిందని, అంతకు ముందే మోటార్లు ఛోరీకి గురయ్యాయని, లేదంటే దుండుగుల అడుగుజాడలు కనిపించేవని రైతులు అంటున్నారు. ఇటీవలే మోటార్ల వైర్లు చోరికి గురయ్యాయనిఇప్పుడు ఏకంగా మోటర్లనే ఎత్తుకెళ్ళారని ఆందోళన వుందని రైతులు వాపోతున్నారు. ఇప్పుడు పొలంలో పత్తి, మిరప, మొక్కజొన్న పంటలు సాగులో ఉన్నాయని, మంచి కాపు సమయంలో మోటార్లు పోయాయని, కొత్తవి ఏర్పాటు చేయాలంటే భయపడే పరిస్థితి వుందని రైతులు అంటున్నారు. ఈ విషయంపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నట్లుగా సర్పంచ్ ఎల్లయ్య, భాదితులు తెలిపారు.

# తెలుగుభాషకు ఒక విశిష్టమైన స్థానం ఉంది



**నంద్యాల, ఆగష్టు 29, ప్రభాతవార్త:** తెలుగుబాషకు గిడుగు రామూర్తి చేసిన సేవలు చిరకాలంగా గుర్తుంటాయని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గిడుగు రామూర్తి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి డి పుల్లయ్య రామూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుబాష ఎంతో గొప్పదైనదని, అందమైనదని, ప్రపంచ బాషలని న్నింటిలోను తెలుగుబాష ఒక విశిష్టమైన స్థానం ఉందన్నారు. భారతదేశంలోని ప్రాంతీయబాషలన్నింటిలోకి తెలుగు జీవబాష అని పేర్కొన్నారు. గిడుగు రాంమూర్తి పంతులు జయంతిని రాష్ట్ర ప్రజలు తెలుగుబాష దినోత్స వంగా జరుపుకోవడం అనందదాయకమన్నారు. ఆయన అలోచనలతోనే స్కూల్స్, కళాశాల పాఠ్యపుస్తకాల్లో తెలుగులో ముద్రించడం జరిగిందన్నారు. తెలుగుబాషకు వ్యవహారికబాషగాను, బోధనకు ఆయన పెద్దపీట వేశారన్నారు. తెలుగుబాష దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుబాష పండితులైన జి.నరేంద్ర, అన్నెం శ్రీనివాసరెడ్డి, నీలకంఠమాచారి, మాబుసాహేబ్, శేషఫణి వారికి ఘనంగా సన్మానించి మెమోంటోలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ, జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి జయరావు, పర్యాటకశాఖాధికారి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలును ఆదర్శనగరంగా తీర్చిదిద్దుతాం

**– నగర మేయర్ బి వై రామయ్య**

**కర్నూలు న్యూసిటి, ఆగష్టు 29, ప్రభాతవార్త:** కర్నూలు నగరాన్ని అదర్శనగరంగా తీర్చిదిద్దుతామని రెండురోజుల అఖిలభారత మేయర్ల సదస్సులో మేయర్ పేర్కొన్నారు. రానున్న రెండేళ్ళలో నగరాభివృద్ధికి ప్రతే ్యక ప్రణాళికలు, త్వరలో కర్నూలు కార్పొరేటర్లతో ఉత్తరాది రాష్ట్రాల్లోని ప్రముఖ నగరాలను సందర్శించి అవగాహన కల్పిస్తాం. కర్నూలులో ఎ ఐ సి ఎం సమావేశాలు నిర్వహించేలా ఆదర్శనగరంగా తీర్చిదిద్దుతామని రెండురోజుల పర్యటనలో వివిధ ప్రతే ్యక ప్రాజెక్టుల సందర్శన చర్చ. టిడిపి పాలనలో అభివృద్ధి పేరుతో అవినీతి మయం అయిందన్నారు. ప్రస్తుత ప్రజల అశలకు, అకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందిస్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండుము క్కలయ్యాక ఆంధ్ర రాష్ట్ర తీవ్ర ఆర్థికలోటు, అంతుచిక్కని ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సిన సమయంలో ప్రజలు చంద్రబాబుకు అధికారం ఇస్తే వారి అధికార దాహంతో నగర పట్టణాల అభివృద్ధికి కొని ్న పథకాలు తెచ్చి 90 శాతం అవినీతి మయం చేశారని విమర్శించారు. అప్పటికే నష్టపోయిన ఆధ్రప్రదేశ్ ప్రజానీకం మళ్లీ చంద్రబాబు దెబ్బతో తీవ్రంగా నష్టపోయిందన్నారు. సమావేశంలో మధ్యప్రదేశ్ మాజీ మంత్రి ఎఐసిఎం ప్రధాన కార్యదర్శి ఉమాశంకర్ గుప్తా, చత్తీస్‌గడ్ రా ష్ట్ర చైర్మన్ ప్రమోద్ దూబే, స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల తనిఖీలు

**నందికొట్కూరు, ఆగష్టు 29, ప్రభాతవార్త:** పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలలో విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సోమవారం డోన్ ఏడిఏ అశోక్‌వర్ధన్‌రెడ్డి, మండల వ్యవసాయశాఖ అధికారి బి.శ్రావణి రాధక్రిష్ణారెడ్డి బ్రదర్స్, ఫామ్ గేటర్, చిన్నపురెడ్డి దుకాణాలలో తనిఖీ సమయంలో స్టాక్ రిజిష్టర్లు, స్టాక్‌బోర్డు, ఇ-పాస్ స్టాక్, బిల్లు బుక్‌లో సంతకాలు లేనందున అమ్మకాలు నిలిపి వేయాలని ఆదేశించినట్లుగా వారు తెలిపారు. పైన తెలిపిన దుకాణాలలో 20:20:0:13 యూరియ, బోరాన్, నీమ్‌కేక్, ఆర్గనిక్ కార్బర్, ప్రాడక్స్ ఫాంలో జత చేయనందున వారం పాటు అమ్మకాలు నిలుప వేయాలని వాటి విలువ రూ.10,09,058లు ఉంటుందని వారు తెలిపారు.

# నాడు నేడు కింద రూ.2.06 కోట్ల మంజూరు



**కర్నూలు మున్సిపాలిటి, ఆగష్టు 29, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని కెవిఆర్ గార్డెన్స్‌లో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దు హైస్కూల్‌ను తనిఖీచేసి నాడు నేడు ద్వారా రూ.2.06 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని నిధులు సద్వినియోగం చేసుకొని త్వరగా పనులు ప్రారంభించాలని కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్ తెలిపారు. స్కూల్‌లో ఉన్న విద్యార్థులతో మాట్లాడుతూ వసతుల గురించి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పనితీరు బాగుందని నాటికి నేటికి చాల తేడా ఉందని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి మంచి విద్యను అందిస్తు మా పిల్లల భవిష్యత్తుకు మంచి భరోసా కల్పిస్తున్నారని అమ్మఒడి ద్వారా మాకు చేయూత నివ్వడం, పిల్లలకు పుస్తకాలు, టై, బెల్టు, షూస్, యూనిఫాం ఇచ్చి మాకు భరోసా కల్పిసు ్నారన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక వార్డు ముఖ్య నాయకులు కో-ఆప్షన్ మెంబర్ నవీన్, నయిమ్, ఎజాజ్, పండు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన కార్యక్రమం చాల అద్బుతంగా ఉంది

**– రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు షెక్ రోఖీయాబేగం**



**నంద్యాల విద్య, ఆగష్టు 29, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన స్పందన కార్యక్రమం చాల అద్బుతంగా ఉంది. సమస్యల పరిష్కారంలో పోలీసులు వ్యవహరించిన పనితీరు చాలబాగుందని మహిళా కమిషన్ మెంబర్ ఎంఆఎఫ్ డా.షెక్ రోఖీయాబేగం తెలిపారు. నంద్యాల్లో సోమవారం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి సమక్షంలో స్పందన కార్య క్రమాన్ని జిల్లా పోలీస్ కారా ్యలయంలో నిర్వహించారు. ఈసందర ్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 87 ఫిర్యాదులను స్వీకరించామని తెలిపారు. భూ వివాదాలు, కుటుంబ కలహాలు, అంతారింటి వేదింపులు, భార్యభర్తల సమస్యలు సీనియర్ సిటిజన్‌సమస్యలు ఇలా ఏవరికి వారు తమకున్న సమస్యలను జిల్లా ఎస్పీకి తెలిపారు. ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించించిన వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతోల ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలన్నారు. మహిళా కమిషన్ సభ్యురాలు రోఖీయాబేగం మాట్లాడుతూ ఫిర్యాదుదారులు చాల సంతృప్తికరంగా ఉన్నారని స ్పందన కార్యక్రమం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉదయం నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో రోఖీయాబేగం వ్యక్తిగతంగా మట్లాడి వారి సమస్యలను జరిగిన పరిస్కారాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు వ్యవహరించిన తీరు చాల సంతృప్తికరంగా ఉందని వచ్చిన అర్జీదారులకు న్యాయం జరుగుతుందని వారికి భోజనాలు ఏర్పాటు చేయడం అనందించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆర్ రమణ, ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీ రామాంజినాయక్, సిడిపిఓ చంద్రకళతో పాటు శారదా, శిశుసంక్షేమశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌ఘాతంతో వ్యక్తి మృతి

**ఆలూరు రూరల్, ఆగష్టు 29, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని అంగస్కల్ గ్రామంలో నలకదొడ్డి కిరణ్‌కుమార్ (34)అనే వ్యక్తి విద్యుత్‌ఘాతంతో మృతిచెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కిరణ్‌కుమార్ రోజులాగానే గొర్రెలను మేపి ఇంటి పక్కనే ఉన్న షెడ్డులో ఉంచాడు. తెల్లవారుజామున 4గంటల సమయంలో గొర్రెలకు గడ్డి వేసేందుకు వెళ్లగా షెడ్డును తాకగానే విద్యుత్ షాక్ కొట్టి రెండు గొర్రెలతో పాటు కిరణ్‌కుమార్ మృతిచెందగా భార్య విమల లేచిచూడడంతో కుప్పకూలిపోయిన భర్తను చూసి కేకలు వేయడంతో స్థానికులు వచ్చి విద్యుత్ షాక్‌తో మృతిచెందినట్లు గుర్తించి గ్రామంలో విద్యుత్‌ను బంద్ చేయించారు. మృతునికి కొడుకు, కూతురు ఉన్నారు. ఇంటి పెద్దదిక్కు మృతిచెందడంతో భార్య, పిల్లల రోధన చూసి స్థానికులు కంటతడి పెట్టారు. పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నులిపురుగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుద్దాం : జిల్లా కలెక్టర్

**నంద్యాల హాస్పటల్, ఆగష్టు 29, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 8, 9 తేదిల్లో జరిగే జాతీయ నులిపురుగుల దినోత ్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందామని నంద్యాల జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ తెలిపారు. సోమవారం కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డా.వెంకటరమణ మాట్లాడుతూ నులిపురుగుల నివారణ కార్యక్రమం సంవత ్సరానికి రెండు సార్లు



నిర్వహించబడుతుందన్నారు. ఈనులిపురుగులు ఉండడం వల్ల పిల్లల్లో శారీరక సమస్యలు, పోషణ అందకపోవడం జరుగుతుందని అందవల్ల 1 నుంచి 19 సంవత ్సరాల పిల్లలందరికి అల్బెండ్‌జోల్ 400 మి.గ్రాముల మాత్రలు వేయాలన్నారు. డా.శైలేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 1 నుంచి 19 సంవత ్సరాల వయస్సుగల పిల్లలకు స్థానిక అంగన్‌వాడీ కేం ద్రాల్లో జిల్లాలోని పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటిఐ కళాశాలల్లో ఉచితంగా ఇస్తారన్నారు. అందువల్ల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ విద్యాశాఖ ఉపాధ్యాయులు ఈకార్యక్రమాన్ని 100 శాతం విజయవంతం చేయాలన్నారు. అనంతరం జాతీయ నులిపురుగుల దినోత ్సవ పోస్టర్లను అవిష్కరించారు. కార్యక్రమంలో డా.ఓ ప్రభావతి, డా.వినయ్, డా.మల్లికార్జునరెడ్డి వైద్యసిబ్బంది పాల్గొన్నారు.